



# విజయభాను







విశాఖపట్నం, బుధవారం 10-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 182 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ప్రత్యేక హోదా

# సాధించి తీరుతాం

- నవరత్నాల గురించి ప్రతి ఒక్కరికి చెప్పండి
- గ్రామ సెక్రటేరియట్ పేరిట ఉద్యోగాల కల్పన
- నిరుద్యోగులకు వైఎస్ జగన్ భరోసా..
- చంద్రబాబు కుట్రలకు చివరి గడియలు..
- వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్



కర్నూలు: 'పార్టీ పెట్టినప్పటి నుంచి జగన్ ఒక్కడిగానే వచ్చాడు.. ఎవరితోనూ పొత్తు పెట్టుకోలేదు. జగన్ దేవుడిని, ప్రజలను తప్ప ఎవరిని నమ్ముకోలేదు. 2014 ఎన్నికల్లో దేశం మొత్తం మోదీ ప్రభంజనం ఉందని తెలిసినా కూడా మనం ఎవరితోనూ పొత్తు పెట్టుకోలేదు. అలాంటి ఈ రోజు మన పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిసి.. మోదీకి ఉన్న గ్లామర్ తగ్గిందని తెలిసి కూడా నేను ఎలా పొత్తు పెట్టుకుంటాను?. రాష్ట్ర విభజన సమయంలో మనకు ప్రత్యేక హెూదా హామీ ఇచ్చారు. తరువాయి 2లో..

## సాహస ప్రభుత్వానికి

# మీఓటు అంకితం చేయండి

### మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభలో మోదీ



లాతూర్: ఉగ్రవాదాన్ని అంతమొందించే వరకు విశ్రమించేది లేదని ప్రధాని మోదీ అన్నారు. పొరుగు దేశంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రమూకలను ఏరిపారేయడానికి ఏమాత్రం వెనకాడేది లేదని ఇప్పటికే నిరూపించామన్నారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు వ్యతిరేకంగా పనిచేసే శక్తులకు పాక్ హస్తం అందిస్తోందన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ కూడా పాక్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశ విభజనకు కాంగ్రెస్సే కారణమని విమర్శించారు. కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు కశ్మీర్‌కు ప్రత్యేక ప్రధాని ఉండాలన్న నినాదానికి మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు.

ఈ ఐదేళ్లలో ప్రజల మద్దతు, ఆశీర్వాదాలతోనే ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలిగానని మోదీ వెల్లడించారు. ప్రజల విశ్వాసం చూరగొనడమే తనకు ఓ పెద్ద విజయమన్నారు. ఉగ్రవాదంతో పాటు మావోయిస్టు, నక్సల్స్ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైమానిక దళ దాడుల గురించి గత మేనిఫెస్టోలో ప్రస్తావించనప్పటికీ అవసరమైనప్పుడు అలాంటి చర్యలు తీసుకోవడానికి వెనకాడలేదని గుర్తుచేశారు. అలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ప్రభుత్వానికి తొలి ఓటు అంకితం చేయాలని తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్న వారిని కోరారు.

ఓవైపు కాంగ్రెస్ కుటుంబ సంక్షేమానికి పాల్పడుతుంటే మరోవైపు బాల్ ఠాక్రే లాంటి నేతలు పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టి ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ముఖ్య తరువాయి 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో

# ముగిసిన ఎన్నికల ప్రచారం



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు ప్రచారం పర్వం పరిసమాప్తమైంది. ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలతో పాటు తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో సాయంత్రం 6 గంటలకు ప్రచారాన్ని ముగించాలన్న ఈసీ ఆదేశాల నేపథ్యంలో మైకులన్నీ మూగబోయాయి. నిజామాబాద్ మినహా తెలంగాణలో మంగళవారం సాయంత్రం 5 గంటలకే ప్రచార పర్వానికి తెరపడింది. గురువారం జరిగే పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఏపీలో మొత్తం 3,93,45,717 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 10 లక్షల మంది యువత తొలిసారిగా తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. 56 వేల మంది పైచీలుకు సర్వీస్ ఓటర్లు, 4లక్షల మంది వరకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల బరిలో మొత్తం 2118 మంది, లోక్‌సభ బరిలో 319 మంది అభ్యర్థులు తలపడుతున్నారు. ఏపీలో మొత్తం 45920 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 9వేల పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు.

తెలంగాణలో మొత్తం 2,96,97,279 మంది ఓటర్లు ఉండగా.. ఎన్నికల బరిలో 443 తరువాయి 2లో..

# అవినీతి చక్రవర్తి గంటాను ఓడించండి

### ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి కె కె రాజు



విశాఖపట్నం : అబద్ధపు వాగ్దానాలు చేసి అడ్డదారిలో అధికారం చేపట్టిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో వైస్సార్ పార్టీ విజయానికి కృషి చేయాలని , అవినీతి చక్రవర్తి గంటా శ్రీనివాసరావు ఓడించాలని కె కె రాజు కోరారు . మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె కె రాజు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యాలపై విరుచుకుపడ్డారు. అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఏ ఒక్కటి అమలు చేయకుండా మరల మోసపూరిత వాగ్దానాలు ద్వారా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థి పోటీ చేయుచున్న గంటా అవినీతి గురించి స్వయానా ఆపార్టీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎన్నోసార్లు విమర్శించారని ఈ గంటా శ్రీనివాసరావు 1999 నుండి ఇప్పటి వరకు తరువాయి 2లో..




# టీడీపీ భారీ ర్యాలీ



పెద్దాపురం : ఎన్నికల ప్రచారం నేటితో ముగియనున్న సమయంలో పెద్దాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభ్యర్థించిన రాజప్ప నాయకత్వంలో భారీ ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని తెలుగు దేశంపార్టీ అభ్యర్థి చినరాజప్పను గెలిపించాలని కోరుతూ ప్రచారం కొనసాగించారు. స్థానిక మున్సి పల్ సెంటరు నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మెయిన్‌రోడ్డు, ఆంజనేయస్వామి గుడి, వేముల వారి సెంటరు, వెంకటేశ్వరస్వామి గుడి, దర్గా సెంటరు, మరిడమ్మ గుడి, కొత్తపేట మీదుగా తిరిగి మున్సిపల్ సెంటరుకు చేరు కున్నది. ఈ ప్రచారంలో చినరాజప్ప ప్రతి ఒక్క రిని తిరిగి తనను గెలిపించి, అభివృద్ధి, సంక్షేమానికి సహకరించాలని, ఇంతవరకు చేసిన అభివృద్ధితో పాటు, ఇంకా మిగిలిన అభివృద్ధి సంక్షేమం, తాగునీరు, తదితర కార్యక్రమాలను పూర్తి చేయగలనని చినరాజప్ప ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో పార్టీ అధ్యక్షులు రంధి సత్య నారాయణ, ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, బొడ్డు బంగారు బాబు, భారీ స్థాయిలో మహిళలు పాల్గొన్నారు.

# టీడీపీకి రెల్లి కులస్తుల మద్దతు



విశాఖపట్నం : రాష్ట్రంలో బాగా వెనుకబడిన రెల్లి కులస్తులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ప్రకటించిన తెలుగుదేశం పార్టీకి ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి రెల్లి కులస్తులు అందరూ ఓటు వేయడానికి సిద్ధంగా వున్నారని రాష్ట్ర రెల్లి కులాల సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ పాడుగు కుమార్ అన్నారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కులాలలో ఆర్థిక సామాజిక విద్యాపరంగా అత్యంత వెనుకబడిన రెల్లి కులస్తుల కోసం చంద్ర బాబునాయుడు స్పందించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామన్నారు.

ఈ సమావేశంలో రెల్లి కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవీ దండుమారమ్మ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ దంపతులు



విజయనగరం: జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దేవీ దండుమారమ్మ మహోత్సవాల ముగింపు పూజా కార్యక్రమాలును మంగళ వారం నిర్వహించారు. ఈ మహోత్సవాల ముగింపు పూజా కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఆయన సతీమణి శ్రీమతి రూపా దామోదర్ పాల్గన్నారు. శ్రీ దేవీ దండుమారమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ దంపతులకు వేద పండితులు మంత్రోచ్ఛరణలతోను,పూర్ణ కుంభంతోను స్వాగతం పలికారు. అనంతరం, జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యజ్ఞ క్రతువులు నిర్వహించారు. వేద పండితులు వుల్లాభట్ల రాంమ్మూర్తి శర్మ, ఆయన శిష్య బృందం మరియు ఆలయ అర్చకులు శ్రీనివాస ఆచార్యులు అమ్మవారి మహోత్సవ వేడుకల్లో పాల్గని వినాయక పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, కలశ స్థాపన, సహస్ర కుంకు మార్చన, చండీ పారాయణ, విశేష హోమంలు, నీరాజన మంత్ర పుష్పములును నిర్వహించారు. ఈ అమ్మవారి పండగ చివరి రోజున నిర్వహించిన చిత్ర, విచిత్ర వేషాలు, సాముగారడీలు, కోలాటాలు, ప్రత్యేక కాళికా వేషం, అద్భుతమైన బాణా సంచాతో శ్రీ దేవీ దండుమారమ్మ ఊరేగింపు ముగిసింది. శ్రీశ్రీశ్రీ దండమారమ్మ పండగ మహోత్సవాలు సందర్భంగా నిర్వహించిన బుర్ర కథ, రెలా రే రెలా, క్రియేటర్స్ డ్యాన్స్ కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ నెల 13న మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించనున్నట్లుగాఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ ముంగింపు వేడుకల్లో ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఆర్‌ఐలు శ్రీహరిరావు, గురునాధ రావు, రామకృష్ణ, శంకర రావు, రమేష్, పలువురు ఆర్‌ఎస్‌ఐలు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు డి.అప్పల రాజు, తాతరాజు, అప్పలనాయుడు, గణపతిరావు మరియు ఇతర పోలీసు సిబ్బంది, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలలో పార్టీ ప్రచారం

పెద్దాపురం : తెలుగుదేశం పార్టీ ప్రచారానికి చివరి రోజు కావడంతో పెద్దాపురం నియోజకవర్గంలో జి.రాగంపేట, గుడివాడ, సిరివాడ, జె.తిమ్మాపురం గ్రామాలలో చినరాజప్ప విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో గ్రామంలో గల ప్రతి కుటుంబ సభ్యులను కలిసి చంద్రబాబుకి, తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమాలను ప్రతి పేద వానికి అందే విధంగా కృషి చేసేవని, రానున్న కాలంలో మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి, ప్రతి సంక్షేమం ప్రతి పేదవానికి అంద విధంగా కృషి చేసి, మీకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానిని రాజప్ప ప్రజలకు హామీ ఇచ్చారు.

# 3రోజులు మద్యం అమ్మకాలు నిలిపివేత

యానాం : ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, శాసనసభ ఎన్నికల నేపథ్యంలో యానాంలో మద్యం అమ్మకాలు 3 రోజులు పాటు నిలిపివేస్తూ వ్యాపారులకు యానాం ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 9వతేదీ నుండి 11వతేదీ వరకు అన్ని మద్యం షాపుల అమ్మకాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశామన్నారు. యానాంలో ఈనెల 18న ఎన్నికలు జరగనున్నందున 16వతేదీ సాయంత్రం 5 గంటల నుండి దుకాణాలు మూసి వేయాలని, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మద్యం వ్యాపారులను ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీవ్రంగా వుంటాయన్నారు. ఎక్కడైనా మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎప్పీ రచనసింగ్‌లు తెలిపారు.

## మీడియా సెంటర్ సందర్శించిన సమాచార శాఖ ఆర్‌జెడి తిలక్



**ఆర్‌జెడికి మ్యాప్, సెక్టార్లు, రూట్‌మ్యాప్ వివరాలను వివరిస్తున్న డిపిఆర్‌ఒ సాయిబాబా**

నర్సీపట్నం : సమాచార పౌర సంబంధాల శాఖ రీజినల్ జాయింట్ డైరక్టరు ఎం.బాలగంగాధరతిలక్ మంగళవారం నర్సీపట్నం నియోజకవర్గ మీడియా సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పనితీరును పరిశీలించారు. అసెంబ్లీ నియోజకవర్గ మ్యాప్, సెక్టార్లు, రూట్ మ్యాప్‌లను గురించి డివిజనల్ పౌర సంబంధాల అధికారి డి.సాయిబాబా ఆర్‌జెడికి వివరించారు. ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచార కార్యక్రమాల రికార్డింగ్ ప్రక్రియను, ప్రింట్ మీడియాలో ప్రచురించిన ఎన్నికల ప్రకటనల వివరాలను, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం తనను కలిసిన పాత్రికేయలతో సమీక్షించారు. మీడియా సెంటర్ పనితీరును ప్రశంసించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన సమాచార వివరాలు, సెక్టార్, రూట్ మ్యాప్‌లను నియోజకవర్గ మ్యాప్ ఇతర వివరాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి అయిన ఆర్‌డిఒ ఆర్.గోవిందరావును కలిసి నర్సీపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, వీడియో వ్యూయింగ్, పెయిడ్‌న్యూస్, ఎన్నికల నిర్వహణపై ప్రెస్ కవరేజ్ మొదలైన వాటిని గురించి చర్చించారు. సహాయ వ్యయ పరిశీలకులు ఎం.రామకృష్ణరాజు ను కలసి ఎన్నికల వ్యయాన్ని ఏ విధంగా లెక్క కడుతుందని, అభ్యర్థులకు ఏ విధంగా నోటీసులు సర్వే చేయుచున్నది మొదలైన విషయాలపై చర్చించారు. డివిజనల్ పరిపాలనాధికారిణి కె.రమామణిని కలసి ఎన్నికల ఏర్పాట్లను ఏ విధంగా చేస్తున్నది, ముందస్తు ప్రణాళికను గురించి చర్చించారు. అనంతరం డివిజనల్ పౌర సంబంధాల అధికారి కార్యాలయం సందర్శించి సాధారణ తనిఖీ నిర్వహించారు.

## ఒత్తిడికి గురికావద్దు: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

విజయనగరం : ఎన్నికలు విధులు నిర్వహించే పి.ఓ, ఇపిఓ, ఓపిఓ లు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ సూచించారు. ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. బి.ఎల్.ఓ లపూర్తి సహహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. పోలింగ్‌కు ముందుగానే మాక్ పోల్ నిరవ్హఇంచాలన్నారు. ఆరు అంశాలు జాగ్రత్తగమనించాలని తెలిపారు. సి.ఆర్.సి అనే మూడు అక్షరాలు గమనించాలన్నారు. మాక్‌పోల్‌లో కనీసం 50 శాతం ఓట్లు పోల్ అయ్యాక క్లోజ్ బటన్ నొక్కాలని, ఓట్ల ఫలితం కోసం రిజల్ట్ బటన్ నొక్కాలని తద్వారా ఇ.వి.పాట్లో ఉన్న సిప్పులు సరిచూసి ఆ స్లిప్పుల వెనుక మాక్‌పోల్ స్లిప్ అని స్టాంప్ ముంరదించాలని తెలిపారు. తదుపరి సరిగ్గా 7.గంటలకు పోలింగ్ ప్రారంభించాలన్నారు. ప్రతి గంటకు పోలింగ్ శాతం ఇవ్వాలని ప్రతి ప్రిసిడింగ్ అధికారి ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబరు, సెక్టార్, రూట్ అధికారుల నెంబర్లతో పాటు బి.ఎల్.ఓ నంబరు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

**మొదటి పేజీ తరువాయి**

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎన్నికల ప్రచారం

మంది అభ్యర్థులు నిలిచారు. నిజామాబాద్ నుంచి అత్యధికంగా 185 మంది బరిలో ఉండగా.. అత్యల్పంగా మెదక్ నుంచి 10 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. గురువారం 13 నియోజవకర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. నిజామాబాద్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించనున్నారు. మిగతా నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అన్ని పార్టీల నేతలూ చెమటోడ్చారు. ఏపీలో తెదేపా, వైకాపా, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌తో పాటు తెలంగాణలో తెరాస అధినేత కేసీఆర్, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తదితరులు ప్రచార సభలు, రోడ్‌షోలతో హోరెత్తించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్, భాజపా నుంచి ఆ పార్టీ జాతీయ నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు సభలకు హాజరయ్యారు. అలాగే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సహా పలువురు నేతలు ప్రచారం చేశారు. అన్ని పార్టీల నేతలు ప్రత్యర్థులపై కత్తులు దూశారు. చేసిన, చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అధికార పార్టీలు ముందుకెళ్లగా.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రతిపక్షాలు ప్రచారం నిర్వహించాయి. ఏపీలో ఒకే దశలో ఎన్నికలు జరగడంతో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా శ్రమించారు.

## ప్రత్యేక హోదా సాధించి తీరుతాం

రాష్ట్రంలోని పిల్లలకు న్యాయం చేయాలంటే ప్రత్యేక హోదా సాధించి తీరాలి. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు, ఆస్పత్రులు వస్తాయి. ప్రతి జిల్లా హైదరాబాద్ అవుతుంది. కేంద్రంలో ఎవరు ప్రధాని అవుతారో చెప్పలేని పరిస్థితి ఉంది. ప్రధాని ఎవరైనా కానివ్వండి ప్రత్యేక హోదాకు సంతకం పెట్టినా తరువాతే నేను మద్దతిస్తాను. మోదీ అయినా, రాహుల్ అయినా హోదా ఇచ్చే వారికి మద్దతిస్తామ' ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కర్నూలులో జరిగిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార సభలో వైఎస్ జగన్ ప్రసంగించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ హఫీజ్‌ఖాన్, కర్నూలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సంజీవ్‌కుమార్‌లను గెలించమని వైఎస్ జగన్ కోరారు.

### చంద్రబాబు కుట్రలకు చివరి గడియలు..

ఇంకా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. '3,648 కి.మీ నా పాదయాత్రలో మీ కష్టాలు చూశా.. మీ బాధలు విన్నా. రైతన్నలు పడుతున్న ఆవేదన చూశాను.. పేద ప్రజల గుండె చప్పుడు విన్నాను. మీ అందరికి నేనున్నాననే భరోసా ఇస్తున్నాను. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ప్రతి ఇంటికి నవరత్నాలు తీసుకువస్తాం. చంద్రబాబు పాలనలో పేద పిల్లలు చదువుకునే పరిస్థితి లేదు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా నిర్వీర్యం చేశారు. చంద్రబాబు ప్రలోభాలకు మీరు మోసపోవద్దు. చంద్రబాబు కుట్రలకు చివరి గడియాలు వచ్చాయి. చంద్రబాబు ప్రతి ఊరికి మూటలు, మూటలు డబ్బులు తీసుకోస్తారు. ప్రతి ఒక్కరి చేతిలో మూడు వేల రూపాయల నగదును పెడతారు. మీరందరు గ్రామాలకు వెళ్లి ప్రతి ఒక్కరికి చంద్రబాబు మోసాల గురించి చెప్పాలి. చంద్రబాబు ఇచ్చే మూడు వేల రూపాయలకు మోసపోకండని గ్రామాల్లోని అక్కాచెల్లమ్మలకు, అవ్వ తాతలకు చెప్పండి. రెండు రోజులు ఓపిక పట్టమని చెప్పండి. మన పిల్లలను బడికి పంపిస్తే చాలు అమ్మ ఒడి కింద అన్న ఏటా రూ. 15 వేల రూపాయలు ఇస్తాడని ప్రతి అక్కాచెల్లమ్మకు చెప్పండి. ఎంత పెద్ద చదువైనా అన్న చదివిస్తాడని.. ఎన్ని లక్షలైనా కూడా భరిస్తాడని ప్రతి ఇంట్లో చెప్పండి. జగనన్న చెప్పకపోయి ఉంటే పింఛన్ రెండు వేలకు పెరిగేదా అని గుర్తుచేయండి. చంద్రబాబుకు ఐదేళ్ల సమయం ఇచ్చాం కానీ.. డ్వాక్రా రుణాలు మాఫీ చేయలేదు.

### నవరత్నాల గురించి ప్రతి ఒక్కరికి చెప్పిండి

గతంలో డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు వచ్చేవి. ఇప్పుడు అది కనిపించని పరిస్థితి. అన్న ముఖ్యమంత్రి అయ్యాక పొదుపు సంఘాల మహిళలకు ఎన్నికల తేదీ వరకు ఎంతైతే అప్పు ఉంటుందో ఆ మొత్తాన్ని నాలుగు దఫాలుగా మీ చేతికే అందిస్తాం. రాజన్న పాలనలో మాదిరి మళ్లీ బ్యాంకుల వద్ద నుంచి సున్నా వడ్డీకే రుణాలు రావాలంటే అది జగనన్నతోనే సాధ్యం అని చెప్పండి. 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళలకు వైఎస్సార్? చేయూత కింద 75 వేల రూపాయలు నాలుగు దఫాలుగా చెల్లిస్తాం. పసుపు కంకుమ డ్రామాకు మోసపోవద్దని ప్రతి అక్కకు చెప్పండి. చంద్రబాబు చేసిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోని పరిస్థితి. ఈ ఐదేళ్లలో ఏ పంటకైనా గిట్టుబాటు ధర వచ్చిందా అని రైతన్నను అడగండి. రుణమాఫీ కనీసం వడ్డీలకైనా సరిపోయిందా రైతన్నను అడగండి. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా.. గిట్టుబాటు ధరలకు గ్యారెంటీ కూడా ఇస్తాం. ప్రతి రైతన్నకు మే నెలలోనే 12,500 రూపాయలు ఇస్తామని చెప్పండి. మీ మనువడు ముఖ్యమంత్రి అవుతాడని చెప్పండి. పింఛన్ మూడు వేలకు పెంచుకుంటూ పోతారని ప్రతి అవ్వకు, తాతకు చెప్పండి.

నవరత్నాల గురించి ప్రతి ఒక్కరికి చెప్పిండి. మళ్లీ సున్నా వడ్డీకే రుణాలు రావాలి అంటే జగనన్నతోనే సాధ్యమని చెప్పండి. మీ మనువడు ముఖ్యమంత్రి అయ్యాక పింఛన్ మూడు వేలకు పెంచుతారని ప్రతి అవ్వకు, తాతకు చెప్పండి. టీడీపీ ప్రభుత్వం గ్రామానికి కనీసం పది ఇళ్లు కూడా కటించలేదు. టౌన్‌లలో ఇళ్లు కట్టించి అధిక రేటుకు పేదవారికి అమ్ముతున్నారు. ఆ ఫ్లాట్లకు 3లక్షల రూపాయలను అప్పుగా రాసుకుంటున్నారు. ఆ మొత్తాన్ని పేదవారు 20 ఏళ్ల పాటు నెలకు మూడు వేల రూపాయల చొప్పున కట్టాలని అంటున్నారు. లంచాలు తీసుకునేది చంద్రబాబు అయితే.. ఆ మొత్తాన్ని పేదవారు చెల్లించాలా?. చంద్రబాబు ఇచ్చిన ఫ్లాటులను తీసుకున్న వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ 3లక్షల రూపాయలను మాఫీ చేస్తాం.రాజకీయ వ్యవస్థలో విలువలు, విశ్వసనీయత రావాలి. రాజకీయ నాయకులు చెప్పిన పని చేయకుంటే రాజీనామా చేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి రావాలి. అప్పుడే ఈ కుళ్లిపోయిన రాజకీయ వ్యవస్థలో మార్పు వస్తుంది.

### గ్రామ సెక్రటేరియట్ పేరిట ఉద్యోగాల కల్పన నిరుద్యోగులకు వైఎస్ జగన్ భరోసా..

ప్రతి నిరుద్యోగికి లక్ష ఇరవై వేల రూపాయలు చంద్రబాబు ఎగ్గొట్టారని చెప్పండి. రాష్ట్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 2.30లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడమే కాకుండా గ్రామ సెక్రటేరియట్ పేరిట ప్రతి గ్రామంలో చదువుకున్న 10 మందికి అక్కడే ఉద్యోగం ఇస్తాం. ప్రభుత్వ పథకాలకు, నవ రత్నాలకు సంబంధించి ఏ పని అయినా 72 గంటల్లో పూర్తి చేసేలా గ్రామ సచివాలయం పనిచేస్తుంది. గ్రామ సెక్రటేరియట్‌కు అనుబంధంగా ప్రతి 50 ఇళ్లకు ఒకరికి గ్రామ వాలంటీర్‌గా ఉద్యోగం ఇస్తాం. వారికి గౌరవ వేతనం కింద 5000వేల రూపాయలు అందజేస్తాం. ఆ 50 ఇళ్లకు సంబంధించి పూర్తి బాధ్యతలను వారే చూస్తారు. ప్రతి పేదవాడికి ఉచితంగా ఇల్లు రావాలంటే అది జగనన్నతోనే సాధ్యమని చెప్పండి. నవరత్నాలకు చెందిన ప్రతి పథకాన్ని గ్రామ వాలంటీర్ డోర్ డెలివరీ చేస్తామని చెప్పండి. 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని చట్టం తెస్తాం. గవర్నమెంట్ కాంట్రాక్టులన్నీ నిరుద్యోగ యువతకే ఇస్తామ'ని తెలిపారు.

## అవినీతి చక్రవర్తి గంటాను ఓడించండి

పోటీచేసిన నియోజకవర్గ లో అభివృద్ధి చేయక పొగ తన ఏజెంట్లు ద్వారా పాలన సాగిస్తూ అక్కడ వనరులు అక్రమంగా దోచుకుని మళ్ళీ ఎన్నికల సమయంలో వేరే నియోజకవర్గ లో పోటీచేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని , మన జగనన్న ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని అందరికి ఉపయోగపడే నవరత్నాలు పథకాలు తన మేనిపోస్టలో ప్రకటించి నీతి, నిస్వార్థ పాలన అందించేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని కావున ఈ ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైస్సార్ పార్టీ కి గణ విజయం చేకూర్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కొయ్య ప్రసాద్ రెడ్డి , కె సత్యనారాయణ రాజు, చొక్కాకుల వెంకట రావు, పక్కి దివాకర్, చదరం చిన అప్పారావు, గుంటూరు నరసింహ మూర్తి, సనపల చంద్ర మౌళి తో పాటు నియోజకవర్గ లో అన్ని వార్డుల అధ్యక్షులు సీనియర్ నాయకులు హాజరయ్యారు.

## సాహస ప్రభుత్వానికి మీఓటు అంకితం చేయండి

మంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆయన దాన్ని నిరాకరించారని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న తాగునీటి సమస్యను కూడా ఆయన ప్రస్తావించారు. తాగు నీటి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కలకలం రేపుతున్న ఆదాయపు పన్ను శాఖ సోదాల గురించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఐటీ అధికారులపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అలాగే సోమవారం విడుదల చేసిన మేనిఫెస్టోలోని పలు అంశాలను మోదీ ప్రజలకు వివరించారు.

తొలి విడత ఎన్నికల ప్రచారానికి మంగళవారం చివరి రోజు కావడంతో మోదీ ఈరోజు మొత్తం నాలుగు సభల్లో పాల్గొననున్నారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో సభ ముగియగా.. ఇంకా తమిళనాడు, కర్ణాటకలో జరిగే మరో మూడు ప్రచార సభల్లో ఆయన మాట్లాడనున్నారు.

# ఆదరించండి... అండగా ఉంటాం : అదితి విజయలక్ష్మి గజపతిరాజు



విజయనగరం : పేదల సంక్షేమమే తెదేపా ధ్యేయమని, మరోసారి తెదేపానే గెలిపిస్తే అండగా ఉంటామని విజయనగరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం విజయనగరం మండలపరిధిలోని సారిక, గుండాలపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదితి గజపతిరాజు ప్రచారానికి విశేష స్పందన లభించింది. మహిళలందరూ హారతులతో స్వాగతం పలుకుతూ విజయతిలకం దిద్ది మద్దతు తెలియజేశారు. అలాగే ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి ఉపాధిహామీ కూలీలు మద్దతు తెలియజేస్తూ, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలను ఆదుకున్న తెలుగుదేశం పార్టీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సుస్థిరపాలన సాధ్యమన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే ఏటా పసుపు, కుంకుమ, 3వేల పింఛన్ అందుతుందని తెలిపారు. ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగిస్తున్నా రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నది చంద్రబాబేనని, ఆయనను మళ్లీ సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గడచిన ఐదేళ్లలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఘననీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి పార్లమెంట్ సభ్యునిగా తన తండ్రి అశోక్ గజపతి రాజును, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దలనర్సింగరావు, జడ్పీటీసీ తుంపల్లి రమణ, సారిక ఎంపిటిసి చొప్ప సత్యం, మాజీ ఎంపిపి కంది సాయిజగ్గారావు, కెంగువ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చేసిన అభివృద్ధి పనులే ఎన్నికల్లో గెలిపిస్తాయి

### జనసేన అభ్యర్థి పసుపులేటి బాలరాజు



కొయ్యూరు: పాడేరు నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయని పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి పసుపులేటి బాలరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ దఫా ఎన్నికలు నీతి, నిజాయితీలు, అక్రమ సంపాదకులు, మైనింగ్ లాభియింగ్ గల అభ్యర్థుల మధ్య పోటీలో ఉన్నానని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర రాజకీయాలల్లో మంచి మార్పు కోసం పార్టీని స్థాపించారని ఆయన నాయకత్వంలో పని చేయడానికి మేము గర్వ పడుతున్నామన్నారు. ఓటు వేసే ముందు పాడేరు నియోజకవర్గంలో అభివృద్ధి చేసి, అందర్నీ కలుపుకొని పోయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొట్టిక కృష్ణ, జనసేన నాయకులు శేషు, లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ అమలు

### ఎస్సై రామకృష్ణ

రావికమతం: పోలింగ్ బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమలుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని రావికమతం ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుమిగూడి చర్చించుకోవడం నేరమన్నారు. గ్రామాల్లో మద్యం తాగి పోలింగ్ బూత్‌ల వదకు రాకూడదని హెచ్చరించారు. బూత్ వద్ద ఉన్న ఓటర్లకు ఒ కపార్టీకి ఓటు వేయాలని ఒత్తిడి చేయడం, ప్రలోభాలకు గురి చేసిన యడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల కోసం అల్లర్లు, విధ్వంసాలు సృష్టించి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. జిల్లా రూరల్ ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతీ గ్రామంలో ఆటో మైక్ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీ

నర్సీపట్నం: ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులకు ఆదివారం గడువు ముగియడంతో ఎన్నికల విధుల్లో పాల్గననున్న ఉద్యోగులు నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఎన్నడూ లేని విధంగా ఎన్నికల విధుల్లో పాల్గనే ఉద్యోగులు పోలింగ్ కేంద్రం వద్దే ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ చేసింది. ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు అవసరమైన స్టేషనరీని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పంపిణీకి సిద్ధం చేశారు. 262 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని బ్యాగుల్లో సర్దుతున్నారు.

# భీమిలి కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం లేదు



భీమునిపట్నం: భీమిలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెడ్డు రామదాసు కనపడడం లేదని, ఎవరైనా ఆయన ఆచూకీ తెలియజేస్తే విలువైన బహుమతి అందజేస్తామని భీమిలి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పతివాడ రాంబాబు తెలియజేసారు. మంగళవారం భీమిలి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాటాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెడ్డు రామదాసు ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని, తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదని ఈ విషయంలో మీడియా సోదరులు తమకు సహాయం చేయాలని కోరారు. ఎటువంటి ప్రచారం చేయలేదని, పార్టీ నాయకులని కనీసము కలవలేదని, ఇంటికి వెళ్లి ప్రయత్నించినా అందుబాటులో లేరని అన్నారు. ఇప్పటిదాకా బూత్ ఏజెంట్లను కూడా నియమించ లేదని వేరే పార్టీ వాళ్ళ ఒత్తిడి కి లొంగిపోయారో లేక వేరే ఏమైనా కారణాలు న్నాయో తమకు తెలియడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పడాల రమణ, పద్మనాభం మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎం.వి.వి. సత్య నారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్.సి.సెల్ అధ్యక్షుడు గాదం మహేష్ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపికి శెట్టిబలిజల మద్దతు



డాబాగార్డెన్స్: వైఎస్ఆర్సిపి పార్టీకి తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు ఉత్తరాంధ్ర వార్త శెట్టిబలిజ సంక్షేమ సాంస్క ృతిక సేవా సంఘం అధ్యక్షుడు నూకరాజు పేర్కొన్నారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నూకరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు గడిచినా తమ జాతీయుల స్థితిగతులు ఎటువంటి అభివృద్ధి జరగలేదని వాపోయారు. తమ సమస్యలను జగన్మోహన్ రెడ్డి గవర్నమెంట్ వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కారణంగా వైయస్ఆర్సిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తమను బిసీ ఏ లుగా గుర్తించాలని కోరారు . ఈ సమావేశంలో శెట్టిబలిజ సంఘం నాయకులు నాగభూషణం, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరణ నాకు శ్రీరామరక్ష : నానాజీ



ములగాడ: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్ల నానాజీ రోజురోజుకు తనదైన రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

ప్రచారంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గ అన్ని వార్డుల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు గుర్తులు సిలిండర్ పై వేసి స్వతంత్ర అభ్యర్థిగా కాకుండా మీ కుటుంబంలో ఒక సభ్యునిగా నన్ను గెలిపించాలని కోరారు అనంతరం ప్రచారంలో మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యంగా విద్య వైద్య సదుపాయాలు కృషి చేస్తామని వికలాంగులకు వృద్ధులకు కు వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో పోరాడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రమణ రాజేశ్వరి జ్యోతి కనకరాజు వీర్రాజు స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

### అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలు పట్టివేత

భీమునిపట్నం: చిల్లపేటలో టిడిపి పార్టీకి చెందిన చిల్ల శివారెడ్డి దగ్గర అక్రమంగా నిల్వ ఉంచిన 223 క్వార్టర్ మద్యం సీసాలు మంగళవారం సీజ్ చేశారు. నిల్వ ఉంచిన నిందితుని పట్టుకొని భీమునిపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ దాడిలో ఎస్ ఐ పి. శ్రీను, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాల కల్పన

రోలుగుంట: దివ్యాంగులు, గర్భిణులు, బాలింతలు, వృద్ధులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని తహశీల్దార్ జాన్సన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రతీ ఒక్కరూ విధిగా కృషి చేయాలన్నారు.

దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించు కునేందుకు ప్రత్యేకంగా వారికి కావలసిన సహాయకులు, ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు వీల్ చైర్లు అందుబాటులో ఉంచుతు న్నామన్నారు. పూర్తి వికలాంగులైతే తమ సహాయకునితో ఓటు వేసుకునే అవకాశం ఉందన్నారు.

# సత్యవతమ్మకు అండగా మహిళలు

## ■ పెద్ద సంఖ్యలో హాజరవుతున్న వైనం

## ■ ఆకట్టుకుంటున్న డాక్టరమ్మ ప్రసంగాలు



అనకాపల్లి: మహిళలలో మార్పు వస్తోందా ? అంటే వైకాపా సభలకు, సమావేశాలకు హాజరు అవుతున్న మహిళలను చూస్తే అవుననే చెప్పాలి. గతంలో ఎన్నడూ కానరాని దృశ్యాలు ఎన్నికల నేపథ్యంలో కనిపిస్తున్నాయి. ఎపుడూ తెలుగుదేశం సభలు, సమావేశాలకు మాత్రమే కనిపించే మహిళలు వైకాపా కార్యక్రమాలలో అంతగా కనిపించేవారు కాదు. అధికారంలోకి వైఎస్ జగన్ పార్టీ రానున్నదనే ప్రచారమో లేక అధికార తెలుగుదేశం పార్టీపై ఉన్న అసంతృప్తో తెలియదు. కానీ ఇపుడు వైకాపా సమావేశాలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరు అవుతున్నారు. దీనికి తోడు వైకాపా ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సత్యవతిని బరిలోకి దించడం కూడా కొంత ప్రభావం చూపిందనే చెప్పాలి. సభలు, సమావేశాలకే కాదు డాక్టర్ సత్యవతి వెంట ప్రచారంలో మహిళలు పాల్గొంటున్నారు. మహిళలే తమకు కొండంత అండ అని ధీమాకు ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ఈ పరిణామాలు మింగుడుపడడంలేదు. ఎన్నికల వేళ డ్వాక్రా మహిళలను గట్టిగా డిమాండ్ చేసే సాహసాన్ని ఆ పార్టీ నాయకులు చేయలేకపోతున్నారు. మహిళలు వైకాపా వైపు మొగ్గు చూపితే తమకు ఎదురీత తప్పదని తెలుగుదేశం పార్టీ నాయకులలో ఆందోళన కనిపిస్తుంది. ప్రచారానికి ఆకరి రోజైన మంగళవారం వైఎస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సత్యవతి చేపట్టిన ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తుంది. అనకాపల్లి మండలం, మునగపాక మండలంలో ఆమె పర్యటించారు. మాజీ మంత్రి దాడివీరభద్రరావుతో కలిసి రామాపురం, కృష్ణాపురం, బిఆర్టీ కోలనీ వంటి ప్రాంతాలలో పర్యటించారు. అలాగే ఉమ్మలాడ, తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడుగడుగున మహిళలు, యువకులు ఎదురెల్లి స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి స్వాగతించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందరంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆమె పలుచోట్ల ప్రసంగించారు. తెలుగుదేశంపార్టీకి ఓటమి తప్పదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెపార్టీ అనూహ్య విజయం సాదిస్తుందన్నారు. పార్లమెంట్ సీటుతోపాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం కాయమన్నారు. ఊహించని మెజార్టీఇచ్చి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఆమెతోపాటు, ఆపార్టీ స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా రక్త దాన శిబిరం



భీమునిపట్నం: సామాజిక సేవా కార్యక్రమాల క్రింద చిప్పాడ దివీస్ సంస్థ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. దివీస్ జనరల్ మేనేజర్ కీ.శే సత్యచంద్ర దివి జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గత పన్నెండేళ్ళుగా నిర్వహిస్తున్నామని, సిబ్బందిలో ఇప్పుడిప్పుడే రక్తదానం చేయడం పట్ల చైతన్యం కలుగుతోందని తెలిపారు. గతేడాది 1100 యూనిట్ల రక్తాన్ని సేకరించామని, ఈ సారి మహిళా సిబ్బంది కూడా మరింత మంది ముందుకు రావడం వలన 1172 యూనిట్లు రక్తనిధికి చేరుకుందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రాజా, యన్ టి ఆర్ ట్రస్ట్, లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, తదితర సంస్థలు పాల్గొని రక్తాన్ని సేకరించాయి. ఈ కార్యక్రమాన్ని డివిస్ లాబరేటరీ డైరెక్టర్ మధుసూదనరావు ప్రారంభించగా, డివిస్ కార్మికులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో రక్త దానం చేయగా సంస్థ జనరల్ మేనేజర్లు ఎం.రమేష్ బాబు, ఎల్.వి. రమణ, డివిజనల్ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు ప్రభాకరరావు, చంద్ర శేఖర్ సామాజిక సేవా విభాగం అధికారి ఇ ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఒక్కడు..

## • ప్రధాన పార్టీ అభ్యర్దులకు దడ పుట్టిస్తున్న సీతారాం

## • స్థానిక నినాదంతో దూసుకుపోతున్న నేత



అనకాపల్లి: అనకాపల్లిలో గ్యాస్ సిలండర్ గుర్తుతో స్వతంత్ర్య అభ్యర్థి కొణతాల సీతారామ్ ప్రచారంలో దూసుకుపోతూ ప్రధాన పార్టీ అభ్యర్థుల గుండెల్లో దడపుట్టిస్తున్న సీతారం. జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగాల్సిన సీతారామ్‌కు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాన్ మొండిచేయి చూపారు. అనకాపల్లిలో ఉండీ లేనట్లుగా ఉండే ఈ పార్టీలో సీతారామ్ చేరికతో జవసత్వాలు వచ్చాయి. ఈ ప్రాంతంలో పుట్టి పూర్తిగా స్థానికుడైన సీతారామ్ ప్రముఖ వ్యాపారవేత్తగా అందరికీ పరిచయస్తుడు. ఈయన రాకతో జనసేన పార్టీ ప్రధాన పార్టీలకు ధీటుగా మారింది. ఒక విధంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా మారిందనే చెప్పాలి. అనకాపల్లిలో సమస్యలపై వరుసగా ఉద్యమాలు చేస్తూ ప్రజల్లో పార్టీకి మంచి పేరు తీసుకువచ్చారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ విషయంలో మిగిలిన పార్టీలతో పోల్చుకుంటే సీతారామ్ ఆధ్వర్యంలో జనసేన గట్టిగా ఉద్యమించింది. విజయవాడ, దర్నాచౌక్‌లో చెరకు రైతులతో కలసి వెళ్లి అక్కడ రోజుల తరబడి నిరశన దీక్షలు చేశారు. తుమ్మపాల సమస్యను పవన్‌కు చెప్పి ఆయనను సీతారామ్ కర్మాగారానికి తీసుకువచ్చి రైతులతోనూ, కార్మికులతో మాట్లాడించారు. అధికారంలోకి వస్తే ఆధునీకరణ చేయిస్తానంటూ పవన్ చేత హామీ ఇప్పించడం వెనుక సీతారామ్ కృషి ఉంది. అలాగే టి. వెంకుపాలెం రైతులకోసం డిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్షలు చేసారు. పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గం వ్యాప్తిగా గట్టిగా చేసి చేతి చమురు పెద్ద మొత్తంలో వదిలించుకున్నారు. గడప గడపకు ప్రచారాలు, పాదయాత్రలు చేపట్టి ప్రచారంలో ముందంజలో ఉన్నారు. అన్నివర్గాలను యువతను కలుపుకుపోవడంలో సీతారామ్ కృసి చేసారు. అలాగే నాటి నుండి నేటి వరకు జనం మద్యన ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేద కుటుంబాలకు నెలవారి నిత్యవసర సరుకులు అందజేయడం, సాగునీరు, బోర్లు వేయించడం, త్రాగునీరు అవసరమైన గ్రామాలకు ట్యాంకర్లద్వారా నీటిని సరఫరా చేయడం విద్యార్థులకు సైకిల్ పంపిణీ నిరుపేద కుటుంబాలకు వైద్య సహాయం, గ్రామీణ ప్రాంతాలలో ఉత్సవాల నిర్వాహణకు లెక్కలు మిక్కిలిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అయితే టికెట్ కేటాయింపులో సీతారామ్‌కు పార్టీ మొండిచేయి చూపడంతో అంతా అవాక్కయ్యారు. అధిష్టానం నిర్ణయం పవన్ అభిమానులను సైతం బాధించింది. వీరు బాహాటంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీకి అహర్నిషలు కృషి చేసి సొంతనిధులు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన సీతారామ్‌కు టికెట్ నిరాకరించడంతో అభిమానులలో అగ్రహం పెల్లుబికింది.



స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగాలంటూ ఆయనపై వత్తిడి చేయడంతో ఈయన ఇండి పెండింట్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. స్థానికుడే నాయకుడు , నాయకుడు స్థానికుడే కావాలంటూ నినాదంతో ఈయన చేపట్టిన ప్రచారం పలువురిని విశేషంగా ఆకట్టు కుంటుంది. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న గవర, కాపు, ఇతర సామాజికవర్గాలు ఈయనకు అండగా నిలవడంతో రెట్టించిన ఉత్సా హంతో ప్రచారంలో దూసుకుపోతూ ప్రధాన పార్టీ అభ్యర్థుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. మద్యం, డబ్బు ఇస్తేనే తప్ప ప్రచారాలకు రాని ఈ రోజుల్లో ఏ ప్రతిఫలం ఆశించ కుండా పెద్ద ఎత్తున యువత సీతారామ్ వెంట ప్రచారంలో పాల్గొవడం, సీతారామ్ ఎక్కడకు వెళ్లినా యువత స్వాగతం పలకడం మహిళలు హరతులు పట్టి విజయ తిలకం దిద్దడం, జరుగుతున్న ఈ ఎన్నికలలో ఒక ప్రత్యేకతగా చెప్పవచ్చు.

# విద్యార్థులుంతా జగన్‌తోనే ..



భీమునిపట్నం: రాష్ట్రంలో విద్యార్థిలోకం అంతా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణ మూర్తి అన్నారు, మంగళవారం ఉదయం భీమిలి వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ నివాసంలో అవంతి రావాలి- అభివృద్ధి జరగాలి వాల్ పోస్టర్ అవంతి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా బసవ కృష్ణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, నవరత్నాలు అమలు జరగాలన్నాలో భీమిలి అవంతి గేలిస్తేనే అభివృద్ధి జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి, హాసినీ కన్స్ట్రక్షన్ ఎండి ఏ వివర్మ రాజు, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ సభ్యులు అజయ్, నరేష్ గౌస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ అనుకుంటే ఏదైనా సాధిస్తాడు

హైదరాబాద్ : 'రాజశేఖరరెడ్డి లేని లోటు నాకైతే ఎవరూ తీర్చలేరు. కా కొడుకు, కూతురు కూడా నాకు ఆ లోటు తీర్చలేరు. నా కట్టె కాలిపోతేనే నాకు ఆ లోటు తీరుతుంది. కానీ మీకు మాత్రం వైఎస్ రాజశేఖర రెడ్డి లేని లోటును జగన్ మోహన్ రెడ్డి కచ్చితంగా తీరుస్తాడని హామీ ఇస్తున్నాను. ఒక తల్లిగా చెబుతున్నా.. జగన్ ఏదైనా అనుకుంటే అది సాధించి తీరుతాడు. జగన్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి రాజన్న రాజ్యాన్ని మళ్లీ తీసుకొస్తారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి' అని వైఎస్సార్‌సీపీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా డోన్ నియోజక వర్గంలోవిజయమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికలు నీతికి...అవినీతికి, న్యాయానికి..అన్యాయానికి మధ్య జరుగుతున్నాయని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.







# విజయభాను సంపాదకీయం

## నిరాశపరిచిన మ్యానిఫెస్టో!

మొదటి దశ పోలింగ్ మరో మూడు రోజులుండగా ఎట్టకేలకు బీజేపీ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఈ మ్యానిఫెస్టోలోనూ ఏ మాత్రం కొత్తదనం లేక నిరాశ పరిచేదిగానే ఉన్నది. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రధానంశం గమనిస్తే- బీజేపీ ఐదేండ్లు పాలించిన తర్వాత కూడా పాత విధానాలనే వల్లె వేస్తున్నట్టు స్పష్టమవుతుంది. దేశ భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని, ఉగ్రవాదా న్ని కఠినంగా ఎదుర్కొంటామనేది ఒక ప్రధానమైన అంశం. రామాలయం నిర్మిస్తామనేది మరో అంశం. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి 370 అధికరణాన్ని రద్దు చేస్తామని, 35 ఏను కూడా తొలిగిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. కశ్మీర్, ఉగ్రవాదం, దేశ భద్రత, రామాలయం మొదలైన అంశాలను బీజేపీ ఎన్నికల్లో ఉపయోగించడంలో ఇవాళ కొత్త కాదు. కశ్మీర్, రామాలయం విషయంలో బీజేపీ చెప్పుకుంటున్న వైఖరి సరైనదేనా, సాధ్యమేనా అనేది వేరే చర్చ. కానీ వీటిని ఎన్నికల కోసం వాడుకుంటూ ప్రజల మనోభావాలను రెచ్చగొట్టడం మంచిది కాదు. పౌరసత్వ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలలో కలవరం తలెత్తింది. ఎన్నికలు ఉన్నందున బీజేపీ వెనుకంజ వేసింది. తాము తీసుకున్న నిర్ణయం ఈశాన్య ప్రజలలో ఆందోళనను రేకెత్తించినందున, దానిని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాల్సింది. తాము ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించదలుచుకున్నదీ వివరించవలసింది. కానీ మళ్ళీ ఎన్నికల మ్యానిఫెస్టోలో జాతీయ పౌర పట్టికను అన్ని రాష్ట్రాలలో దశలవారీగా ప్రవేశపెడుతామని పేర్కొన్నది. కానీ దీని లోతుపాతులపై జాతీయస్థాయి చర్చ మాత్రం ఇంతవరకు జరుపలేదు. బీజేపీ ఆర్థిక, సామాజిక విధానాల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు ప్రత్యామ్నాయ పార్టీగా తమనే గెలిపిస్తారనే ఆశ కాం గ్రెస్‌కు ఉన్నది. అంతకు మించి క్రియాశీలంగా సామాజిక-ఆర్థిక పరివర్తనను సాధించాలనే తపన మాత్రం రెండు పార్టీలలో లేదు. అందుకే దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ కొత్తగా ఏదో చేస్తామని చెబితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు. సమస్యలను ఎన్నికల సందర్భంగా వాడుకోవడం వాటికి పరిష్కారాలను ప్రజలు కోరుకుంటారు. దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్‌కు భిన్నమైన పాలనను అందిస్తామని బీజేపీ చెప్పుకుంటూ మొదట సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటుచేసింది. కానీ ప్రజలను మెప్పించలేకపోయింది. ఆ తర్వాత యూపీఏ పాలన పదేండ్లు చూసి విసిగిపోయిన ప్రజలు బీజేపీకి సొంతంగా మెజార్టీ కట్టబెట్టారు. ఆ తర్వాత దేశాన్ని ఐదేం డ్ల పాటు ఏలిన పార్టీ కనుక, ఈ మ్యానిఫెస్టో ఆ అనుభవాలకు తగినట్టుగా ఉండాల్సింది. ఆయా రంగాల్లో తాము చేపట్టిన మార్పులను ప్రజలకు చూపి, తాము మళ్ళీ గెలిస్తే ఏమి సాధిస్తామో చెప్పవలసింది. ఉదాహరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ దేశం గురించి, ఫెడరల్ ఫ్రంట్ విషయం మాట్లాడినప్పుడు రెండు జాతీయపా ర్టీల లోపభూయిష్ట పాలనను ఎండగట్టడంతో పాటు, తాము అమలుచేసిన తెలంగాణ మోడల్‌ను చూపిస్తున్నారు. ఇదేవిధంగా బీజేపీ తమ ఐదేండ్ల అభివృద్ధి నమూనాను చెప్పుకునే స్థితి లో ఉండవలసింది. 2030 నాటికి దేశం ప్రపంచంలోనే 3వ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని బీజేపీ అంటున్నది. కానీ దేశం ఇప్పటికే యూకే ను దాటి 5వ స్థానంలోకి పోతున్నది. ఇది బీజేపీ ఘనత కాదు. 21వ శతాబ్దంలో భారత, చైనా ఆర్థిక ఎదుగుదల ఇప్పటికే నిర్ణయమైపోయింది. వేగంగా సాగే ఈ ఆర్థికాభివృద్ధిలో సంపద అస మ పంపిణీ పెద్ద సమస్యగా ముందుకురానున్నది. దీన్ని ఎట్లా పరిష్కరించాలనేది పాలకుల ముందున్న ప్రధానాంశం కావాలె. ఆర్థికాభివృద్ధికి అనుగుణమైన సామాజిక పరివర్తన రాజకీయపక్షాల అజెండా కావాలె. కానీ ఈ విషయంలో కాంగ్రెస్ సరసన బీజేపీ ఒక సాధారణ రాజకీయపక్షంగా నిలిచిపోయింది. జాతీయపక్షాలుగా గుర్తింపు పొందిన బీజేపీ, కాంగ్రెస్- రెండూ ప్రచారం ముగిసే చివరి దశ లో తమ మ్యానిఫెస్టోలను విడుదల చేశాయి. కానీ రెండూ జాతీయపక్షాల స్థాయిలో ప్రజలు, వారి సమస్యల గురించి ఆలోచించడం లేదని ఈ మ్యానిఫెస్టోలను చూసినప్పుడు తెలిసిపోతున్నది. ఎన్నికల ముందు ఏదో మొక్కుబడిగా ఒక మ్యానిఫెస్టోను విడుదల చేసి, ఆయావర్గాల ప్రజలకు ఏదో ఒరగబెడుదామని చెప్పే పాతకాలపు సంస్కృతే రెండు పార్టీలలోనూ నాటుకుపోయి ఉన్నది. కానీ మన దేశం ఏ దశలో ఉన్నది. దీన్ని ప్రపంచదేశాలకు దీటుగా నిలబెట్టడానికి ఏ విధమైన వ్యూహాలు అనుసరించాలనే దార్శనికత రెండు పార్టీలలోనూ కొరవడింది. 21వ శతాబ్దంలోకి అడుగుపెట్టినంక కూడా ఇంకా అనేక సామాజిక రుగ్మతలు వీడలేదు. గ్రామీణ ప్రాంతం సంక్షోభంలో ఉన్నది. వ్యవసాయరంగంలో ఆధునికీకరణ, యాంత్రీకరణ ఇంకా జరు గలేదు.



బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లాసెన్స్‌బే కాలనీలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మహిళా మోర్చా 7వవార్డు అధ్యక్షురాలు పంచ దార్ల రమాదేవి, బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ఎంపీగా పురంధరేశ్వరికి ఓటు వేయాలని ఎమ్మెల్యేగా సుహాసినిని గెలిపించాలని అభ్యర్థించారు.

## తెలంగాణ వీరప్పన్ అరెస్టు



పెద్దపల్లి : కరుడుగట్టిన కలప స్మగ్లర్, తెలంగాణ వీరప్పన్‌గా పిలిచే ఎడ్ల శ్రీనును పోలీసులు అరెస్టు చేశారు. గత 20 ఏళ్లుగా కలప అక్రమ రవాణా చేస్తూ ఇటు పోలీసులకు.. అటు అటవీ శాఖ అధికారులకు సవాలుగా మారిన ఎడ్ల శ్రీనివాస్ అలియాస్ పోతారం శ్రీనుతోపాటు అతని అనుచరులను రామగుండం కమిషనరేట్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఎడ్ల శ్రీను గత కొంతకాలంగా తప్పించుకు తిరుగుతున్నాడు.

దొరికింది ఇలా..

అతడి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు కొద్ది రోజుల క్రితం అక్రమ కలప డంపులను డ్రోన్ కెమెరా సాయంతో స్వాధీనం చేసుకున్నారు. రెండు నెలలుగా భద్రాచలం, విజయవాడ, అన్నవరం, విశాఖ ప్రాంతాల్లో అతడు తలదాచుకున్నట్లు పోలీసులు తెలిపారు. తన అక్రమ కలప రవాణా డంపులను దొరక్కుండా చేసేందుకు మంథని మండలం విలోచవరం గ్రామానికి చేరుకున్న శ్రీనును ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు కాపుగాసి అరెస్టు చేశారు. స్కార్పియో వాహనంతో పాటు పది కలప దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

2 వేల మంది అనుచరులు..

ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని అడవుల నుంచి టేకు చెట్లను అక్రమంగా నరికివేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న శ్రీనివాసుపై ఏడు కేసులు ఉన్నాయి. వివిధ అటవీ ప్రాంతాల్లో దాదాపు 2000 మంది అనుచరులను ఏర్పాటు చేసుకుని వాహనాల్లో తరలిస్తున్నారు.



*విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు గారి అధ్వర్యంలో సీతమ్మధార అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి బైక్ రాలీ ని కె కె రాజు ,పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు సంయుక్తంగా రాలీ ని ప్రారంభించారు ఈ రాలీ సీతారామరాజు విగ్రహం మీదగా గురుద్వారా, సీతంపేట , తాటిచెట్లపాలెం, కంచరపాలెం, మర్రిపాలెం , కారసా, =దీ ఆఫీస్, వుడా క్వార్ట్స్ మాధవధార, మురళీనగర్ , జూఖీ కాలనీ, కైలాపురం నరసింహానగర్ ,సీతమ్మధార వరకు రాలీ సాగింది . ఈ రాలీ లో మాజీ కార్పొరేటర్లు ,వార్డు అద్యక్షులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.*

## తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలి



అనకాపల్లి : రానున్న ఎన్నికలలో తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలని, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర విజ్ఞప్తి చేసారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. జిల్లాలో అన్ని స్థానాలు తెలుగుదేశంపార్టీ గెలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభంజనం వీస్తుందన్నారు. అద్భుతమైన స్పందన ప్రజలనుండి లభిస్తుందన్నారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడం కాయమన్నారు. ఎమ్మెల్యేగా పీలా గోవిందసత్యనారాయణ, ఎంపీగా ఆడారి ఆనంద్‌కుమార్‌లను గెలిపించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తెలుగుదేశం గెలుపు అవసరమన్నారు.

ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలు త్రిప్పికొట్టాలన్నారు. భవిష్యత్ తరాల సంక్షేమంకోసం ఆలోచించి చంద్రబాబును గెలిపించాలని సురేంద్ర విజ్ఞప్తి చేసారు.

## కవి సమయం

### ‘జీవన ప్రయాణం’

కలసి మెలసి మెలుగుదాం
చేయి చేయి కలుపుదాం
కలుపుగోరు జీవితాలు గడుపుదాం.
అన్ని వున్న భారతావనిలో...
పుణ్యమైన పుడమిన పుట్టినాం;
శ్రమ జీవన సాధనలో...
కలిమి గలిగి యెదుగుదాం.
కరువు పెరిగి బుఖ్ఖిన
బరువు బుట్ట యెలాన?
ధరలు అదుపు చేయాలోయ్
పాలన అని పించాలోయ్
మాటలతో కోటలు కావు
గాంధీబాబు చెప్పిందినవోయ్;
పల్లె, పేట పాటులతో...
నిండివున్న నవ్వులతో...
నిక్కచ్చి స్వరాజ్య మోనోయ్

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : చైత్ర , తిథి : పంచమి ప.1.48; రోహిణి ఉ.9.09; ప.వ.2.37ల 4.11 | బుధవారం 10-04-2019

**మేషం** : ప్రియతములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. రవాణా వ్యవ హారాల్లో ఆచితూచి వ్యవహరించండి. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిథునం** :రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్రచికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంహంలో చికాకులు తొలగిపోయి మానసిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటుచేసుకుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్తగలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళ లాడు తుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగు లకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసి రాగలదు. **మీనం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది. విద్యార్థులు అనవసర భయాందోళనలు విడనాడి శ్రమించినట్లైతే జయం పొందగలరు.

# మహిమాన్వితం... శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గంగమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాద్భుతమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ.. భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. కాక తీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడే స్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తే శ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతే శ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్ట కామే శ్వరుడు, శ్రీముకే శ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణి కర్ణికే శ్వరుడు, శ్రీమహ నందీశ్వరుడు, శ్రీఅమరావతీ శ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆల యాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన

## సంకీర్తన

కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చిలతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అద్భుతంగా నిర్మించారు.ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణు భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది.

1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## కోట్ల ఫండ్ కోసమే పదవులు

## ప్రజల ఓట్లు మాకొద్దు

అరకులోయ : అరకులోయ నియోజక వర్గంలో శాసనసభ అభ్యరులు గేలుస్తే ఏంటి గెలవకపోతే ఏంటి పార్టీ పండు మాత్రం కోట్లు వస్తే చాలు జీవితంలో సెటల్ అయిపోవచ్చు అని పలువురు అభ్యర్థుల కోరిక.అయితే పార్టీ అధిష్టానం మాత్రం కనీసం వార్డు మెంబర్ కుడా గేలువని అరకులోయ ప్రాంతంలో ప్రజలు కని ఎరుగని అభ్యర్దులు కాంగ్రెస్,బి.జే.పి అభ్యర్థులు ఉన్నప్పటికి పార్టీ అధిష్టానం శాసనసభ టికెట్ ఇచి డబ్బులు దార పోయడం తప్ప ఈ అభ్యర్థులు గెలిచే అవకాశం లేదని పలువురు నియోజక వర్గం ప్రజలు గుస గుస లాడుతూ చెప్పుకుంటున్నారు.అయితే మన రాష్ట్రాన్ని విడగొట్టి పేద రాష్ట్రంగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి ప్రభుత్వం మన నియోజక వర్గంలో కాదు రాష్టంలోనె రాకూడదు.మనకు ప్రత్యేక హొదా ఇవ్వని బి.జే.పి ప్రభుత్వం కనీసం మన జిల్లాకు రైల్వే జోన్ కుడా ఇవ్వలేదు అలాంటి ప్రభుత్వం మన నియోజక వర్గం కాదు రాష్టంలో కుడా రాకూడదు.ఇటువంటి కాంగ్రెస్ బి.జే.పి పార్టీ ప్రభుత్వాల్ని ప్రతి గల్లీ గల్లీలో నామ రూపాలు లేకుండ చెయ్యాలని పలువురి గిరిజనులు అంటున్నారు.రాష్ట్రాన్ని ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్,బి.జే.బి ప్రభుత్వాన్ని ఏ ఓటరు కుడా ఓటెయ్యకుండా తరిమి కొట్టలి,ఎవ్వడు కుడా ఓటెయ్యాకూడదని నియోజక వర్గం పలువురు గిరిజనులు బాధతో అంటున్నారు.

## బిజేపీ అభ్యర్ధి ప్రచారం


ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

రోలుగుంట : రోలుగుంట మండలం కిర్లంపూడి గ్రామంలో మంగళవారం చోడవరం బిజెపి అభ్యర్థి ప్రచార మల్లి వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ మన రాష్టంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేసిందని, అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఆ పథకాలన్నిటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు భాస్కరరావు, సినియర్ నాయకులు ఈశ్వరరావు, గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధురవాడలో వైసీపీలో చేరికలు



మధురవాడ: వైసీపీ నాయకుడు స్వామి ఆధ్వర్యంలో మంగళ వారం మధురవాడ వెలమ సంఘం సభ్యులు వైసీపీ పార్టీలో చేరారు వీరికిభీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస్ వైసీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, అదేవిధంగా మధురవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త-రాఖ గ్రాండ్ హోటల్ అధినేతపోతిన నాని ముత్యం శెట్టి శ్రీనివాస సమక్షంలో మంగళ వారం వైసిపి పార్టీ లో చేరారు, ఈ కార్యక్రమంలో మండే మహేష్, కాంబ్లే ఉన్నారు. అదేవిధంగా గ్రేటర్ విశాఖ వెలమ సంక్షేమ సంఘం సభ్యులు రణం రామ్మోహన నాయుడు, అల్లు శంకర్ రావు, సిరిపురపు గౌరీ శంకర్, పి.భాను ప్రకాష్, ఎం. అప్పల నాయుడు, ఎం.జగదీష్,పోలినాయుడు, నారా యణరావు, వెంకట కొండపల్లి, జి.టి. నాయుడు తదితరులు వైఎస్ఆర్ పార్టీలో జాయిన్ అయిన వారిలో ఉన్నారు.

## వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య

యానాం : ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కి హుక్‌కి చీరతో ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో కోన వెంకటరత్న నగర్‌కు చెందిన కొప్పాడి నాగరాజు భార్య కొప్పాడి ధనకుమారి(20) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. భర్త నాగరాజు లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, డ్యూటీలో వుండగా ఈ ఘటన జరిగిందన్నారు. 2 చిన్నపిల్లలు వున్నారు. మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ చేసిన తరువాత బంధువులకు అప్పగిస్తామన్నారు. మృతికి గల కారణాలు తెలియవలసి వుందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## ప్రచారంలో చివరి పర్వం...
## అగ్ని ప్రమాదం: 30 ఇళ్ళు దగ్ధం

విజయనగరం : జిల్లాలోని నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గం డెంకాడ మండలం పోతన్నపాలెంలో వైయస్సార్ సిపి అభ్యర్థి బడ కొండ అప్పలనాయుడు మంగళవారం ఉదయం భారీ ఊరేగింపు నిర్వ హించారు. ఈ సందర్భంగా బానాసంచా కల్చారు. ఆ హడా విడిలో కార్యకర్తలు ఆనందంలో ఉండగా ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలువెగిరి 30 పూరిళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమా దం తెలిసిన వెంటనే ఊరేగింపు నిలిపి అభ్యర్థి అప్పలనాయుడు ఆధ్వర్యంలో మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అగ్ని మాపక దళం వచ్చి మంటలను అదపు చేసింది. వెంటనే డెంకాడ నుంచి వచ్చిన సిబ్బంది బాధితుకు కావలసిన సహాయచర్యలు అందించారు. నిజానికి బాణాసంచా కాల్చేటప్పుడు ఏ ఉన్నత అధి కారి అనుమతి తీసుకోలేదని, అనుమతి లేకుండా ఇరుకు సందుల్లో బాణాసంచ కాల్చడంలో ఈ ప్రమాదం జరిగిందని స్థాని కులు వాపోయారు. ఎంత నష్టం వాటిల్లిందో కూడా ఇంకా అంచ నాకు రాలేకపోయారని పలువురు బాధితులు విలేఖర్లముందు భోరున విలపించారు.

## చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని ముక్తకంఠంతో తెలిపిన పసుపు-కుంకుమ మహిళలు

అనంతగిరి : అనంతగిరి మండలంలో కాశీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన పసుపు కుంకుమ డబ్బులు గురించి మహిళా సోదరీ మణులు వచ్చి పసుపు కుంకుమ డబ్బులు తీసు కున్నారు. బ్యాంకు ఖాళీ లేకపోయినా ఓపిక గా ఉండి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా బ్యాంక్ అధికారులు సహనంతో వచ్చిన వారికి పనులు చే స్తున్నారు మా గురించి ఇంత శ్రమపడి మాకు పసుపు కుంకుమ నిమిత్తం పథకము మంజూరు చేసిన చంద్ర బాబు నాయుడు కి మరల మేము ఓట్లు వేసి ముఖ్య మంత్రిని చేస్తామని అని మహిళా సోదరీమణులు అందరూ ముక్తకంఠంతో తెలిపారు.



## తల్లిదండ్రులు మా భవిష్యత్ మీ చేతుల్లోనే...
### బాలలతో సిఆర్‌పిఎఫ్ వినూత్న ర్యాలీ




విశాఖపట్నం : అమ్మ, నాన్న కుటుంబ సభ్యులారా, మా బాల్య జీవితాన్ని ఆలోచించే విజ్ఞులైన అభ్యర్థులకే ఓటేసి గెలిపించండి పేరుతో సమాజం వివిధ కోణాల్లో ఆలోచించేలా చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం నేతృత్వంలో ఎంవిపి కాలనీ ఆశవానిపాలెం, ప్రభుత్వ మత్స్యకార పాఠశాల విద్యార్థులతో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వివిధ వార్డుల గుండా సాగి సమాజాన్ని మేల్కొలిపేదిగా ఉంది. ఈ ర్యాలీ నుద్దేశించి సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం మాట్లాడుతూ పిల్లల భవిష్య త్తును, వారి సంక్షేమాన్ని కాంక్షించే వ్యక్తులను, చట్ట సభలకు తల్లిదండ్రులు ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే బాలల బంగారు భవిష్యత్‌కు నాంది పలికిన వారిమౌతా మన్నారు. తాయిలాలకు, వస్తువులకు, మద్యానికి ఓటును అమ్ముకున్నట్లయితే పిల్లల భవిష్యత్ అంథకారమ వుతుంది. సిఆర్‌పిఎఫ్ న్యూరో సైకియార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు మాట్లాడుతూ పిల్లల మనసుకు వారి చక్కని అభివృద్ధికి ఎవరు సహకరిస్తారో అటువంటి వ్యక్తు లనే ప్రజా ప్రతినిధులుగా ఎన్ను కోవాలన్నారు. ఈ ర్యాలీలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుని సత్య వాణి, బి.శకుంతల, భాస్కర రావు, బి.సత్యవతి, తిర్లంగి హరి, జె.వి.కుమార్, కె.ఎల్లయ్య, పి.శేఖర్, బిఎల్.రెడ్డి, ఆయా గ్రామాల పెద్దలు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీ ఓపికగా చేయాలి
### రిటర్నింగ్ అధికారి ఆర్.గోవిందరావు


మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి ఆర్.సూర్యారావు

నర్సీపట్నం,: ఈ నెల 11వ తేదీన నిర్వహించే పోలింగ్‌నకు పిఒ, ఎపిఒలకు బుధవారం పోలింగ్ సామగ్రి పంపిణీ సక్రమంగా ఓపిగ్గా నిర్వహించాలని నర్సీపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.గోవింద రావు అధికారులను ఆదేశించారు. ఉదయం 7 గంటలకే పంపిణీ మొదలువుతుందని, కావున అధికారులు సిబ్బంది అందరు ఆరు గంటలకే హాజరు కావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి నర్సీపట్నం రావడానికి ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ తెల్లవారుజాము నుంచే ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి ఒక పిఒ, ఒక ఎపిఒ, ముగ్గురు ఒపిఒలు ఉంటారన్నారు. వారికి ఈవీఎం కంట్రోలింగ్, యూనిట్ బ్యాలెట్, వివి పాట్‌లను ఆయా పోలింగ్ కేంద్రానికి కేటాయించిన వాటిని అందజేయాలన్నారు. అంతేకాకుండా పోలింగ్‌కు అవసరమైన ఓటర్ల లిస్టు ఇతర స్టేషనరీ సామగ్రి అందాల్సి ఉంటుందన్నారు. వీటన్నింటిని సమన్వయంతో గందరగోళం లేకుండా ప్రశాంతంగా పంపిణీ చేయాలన్నారు. ఏ మాత్రం విసుగు చెందకుండా ఓపిగ్గా వ్యవహరిస్తే పంపిణీ కార్యక్రమం సజావుగా పూర్తి అవుతుందన్నారు. అనేక ప్రాంతాల నుండి వివిధ రకాల ఉద్యోగాలు చేస్తున్న వారు జంబ్లింగ్ పద్ధతిలో వస్తునందున ఇక్కడ నుండి సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రా లకు వెళ్లాల్సి ఉన్నందున తొందరలో ఉంటారన్నారు. వారిని అర్థం చేసుకొని సముదాయించాల్సి ఉంటుందన్నారు. ఏదిఏమైనప్పటికీ ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరపాల్సిన బాధ్యత అందరిపైన ఉందని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ తహశీల్దార్, సబ్ కలెక్టర్ కార్యాలయ, మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చురుగ్గా కాలువల్లో పూడికతీత పనులు



విజయనగరం : పట్టణంలో కాలువల్లో పూడికతీత పనులు చురుగ్గా సాగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. పట్టణంలో మంగళవారం 1వ వార్డు పరిధిలో లంకాపట్నం ఎఫ్‌సి గోడౌన్ వద్ద కాలువల్లో పూడికతీత పనులను చేపట్టారు. పనులను కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని కాలువల్లో పూడికతీత పనులను చేపడుతున్నామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాంతాలను గుర్తించి పనులు చేస్తున్నామన్నారు. రెండు నెలలు పాటు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. వర్షాకాలం నాటికి పట్టణంలో అన్ని కాలువల్లో పూడికతీత పనులను పూర్తిచేస్తామన్నారు. పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చెత్తా చెదారాలు కాలువల్లో వేయకుండా పురపాలక వాహనాలకు తడి, పొడి చెత్తలను వేరుచేసి అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను కాలువల్లో వేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే కాలువలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. కాలువలపై నిర్మాణాలు వలన కాలువలను శుద్ధి చేయుటకు అవకాశం వుండడం లేదన్నారను. కాలువలపై నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలువలపై నిర్మాణాలను తొలగిస్తామన్నారు. పట్టణంలో ఇంటింటికి చెత్తసేకరణ కార్యక్రమంతో మెరుగైన ఫలితాలు లభిస్తున్నాయన్నారు. అలాగే పట్టణంలో ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకుని వస్తే, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.దీపక్, పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తే అరెస్టు



యానాం : స్థానిక దరియాలతిప్ప నూకాలమ్మ దేవాలయం వద్ద మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మంగళవారం నూకాలమ్మ గుడి సమీపంలో రవ్వ శ్రీను ఇంటిలో మద్యం అమ్ముతుండగా 48 బ్రాంది, 71 బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నా మన్నారు. మాకు వచ్చిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు పోలీసులు నిర్వహించారన్నారు. ఈ కేసును ఎక్సైజ్‌కు బదిలీ చేశామన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషన్ శివరాజ్ మీనా ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు.

## వైకాపా గెలుపు చారిత్రక అవసరం



విశాఖపట్నం : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలిపించడం రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి ఒక చారిత్రక అవసరమని జనచైతన్య వేదిక అధ్యక్షుడు మార్టిన్ అన్నారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో జరిగిన పరిణామాలు రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా మారాయని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమైన అమరావతి రాజధాని, పోలవరం వంటి కీలక ప్రాజెక్టుల్లో సైతం కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందంటే ఇక రాష్ట్ర భవిష్యత్తు ఏమవుతుందో అనే ఆందోళన కలుగుతుందని అన్నారు. చంద్రబాబు సహా ఏయే మంత్రులు ఎన్ని కోట్ల రూపాయల మేరకు స్వాహా చేశారో వాస్తవాలు త్వరలోనే వెలుగుచూస్తాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాజశేఖర్, నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, ఆర్.శ్రీనివాస్, వివిఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
**O.S.227/2012 E.P 55/2017**
**Between:**
పుచ్చకాయల గనిరాజు ...DHR/వాది
మరియు
తటవర్తి మురళి శ్రీనివాస్ ...JDR/ప్రతివాది
టు,
**JDR** : తటవర్తి మురళి శ్రీనివాస్, S/o. సూర్యనారాయణమూర్తి, డోర్ నెం: 14-105, 8వ వార్డు, పాయకరావుపేట విశాఖపట్నం జిల్లా.
పై నెంబరు అమలులో మీరు JDR/రెస్పాండెంట్ అయినందున మీకు నోటీసు నిమిత్తము **తేది: 03-05-2019కి** వాయిదా అయి వున్నది కావున సదరు దినమున అనగా **తేది : 03-05-2019న ఉదయము గం॥10-30 ని॥** మీరు స్వయముగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో అనగా మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. అట్లు కాని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషనును పరిహరించడమగునని యిందుమూలముగా మీకు తెలియ జేయడమైనది.
యలమంచిలి, **రాజాన గోవిందరావు**
తేది : 07-04-2019 **అడ్వకేటు, యలమంచిలి**
**సెల్ నెం: 9848460118**

**IN THE HONOURABLE COURT OF THE V ADDL. DISTRICT JUDGE CUM FAMILY COURT AT VISAKHAPATNAM.**
**O.S. 541 OF 2012**
**Between :-**
**Smt. Kayat Kamala (died) and others ...Plaintiffs**
**And:-**
**Sri Botta Kali Prasadarao & others ...Defendants**
**NOTICE**
**D3. Smt Botta Vijayalakshmi, Wife of late Venkata Rao, Hindu, Aged 49 years, R/at D.No.57-27-157, Old I.T Junction, Siddhartnagar, Visakhapatnam.**
**D4. Sri Botta Srinivasa Rao, Son of late Venkata Rao, Hindu, Aged 23 years, R/at D.No.57-27-157, Old I.T.Junction, Siddhartnagar, Visakhapatnam.**
Please take notice that the above suit stands posted to **29-04-2019** for your appearance on which date, you are required to appear before the above said Hon'ble Court either in person or through your advocate on the above said date at **10.30 AM** failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.
**(BY ORDER)**
**M.KRISHNA**
**B.A.REDDY**
**Advocates**
Visakhapatnam. **D.No.2-28, Rajivnagar**
**Old Dairy Farm post,**
**Visakhapatnam-40**

## షార్టు వీడియో ప్లాట్ఫారం రోపోసో
### ఉగాది వీడియోల కోసం కొత్త ఫిల్టర్ను ప్రవేశం

విశాఖపట్నం : రోపోసో, భారతీయ షార్ట్ వీడియో ప్లాట్ఫారం, యూజర్స్‌తో కనెక్ట్ అవ్వడానికి, వినూత్నమైన ఫిల్టర్లు అందుబాటులోకి తేవటానికి ప్రయత్నిస్తుంది. ఈ ఉగాది రోపోసో వినియోగదారులు కొత్త వీడియో ఫిల్టర్ని పొందుతారు. దాంతో వారు ఆసక్తికరమైన మ్యూజిక్, డ్యాన్స్ వీడియోలను సృష్టించగలరు. ఈ కొత్త ఫిల్టరుతో రోపోసో వారి వినియోగదారులతో మరింత అనుసంధానమై ప్లాట్ఫారం అవసరాన్ని తెలియచేస్తుంది.

## నోకియా 6.1, నోకియా 2.1, నోకియా 1
### గతంలో కంటే మరింతగా అందుబాటులోకి...

విశాఖపట్నం : నోకియా ఫోన్లకు నిలయమైన హెచ్‌ఎండి గ్లోబల్ నేడు అంతా ఎంతగానో ఇష్టపడే స్మార్ట్ ఫోన్లు నోకియా 6.1 ప్లస్, నోకియా 2.1, నోకియా 1లను భారతదేశంలో అభిమానులకు అందుబాటులో తీసుకువచ్చింది. నోకియా 6.1 ప్లస్ ఇప్పుడు రూ16,999 సిఫార్సు చేసిన ఉత్తమ కొనుగోలు ధర వద్ద అందుబాటులో వుంటుంది. ఈ ఫోన్లు ప్రముఖ రిటైటర్స్ వద్ద, నోకియా.కమ్/ఫోన్స్‌లో అందుబాటులో వున్నాయి.

# మధురవాడలో జనసేన భారీ ర్యాలీ



మధురవాడ: మహావిశాఖ 4 , 5 వార్డ్ లో జనసైనికుల తో కలిసి భీమిలి అభ్యర్థి సందీప్ పంచకర్ల పీఎంపాలెం క్రికెట్ స్టేడియం నుంచి మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు, సార్వత్రిక ఎన్నికలు తుదిదశకు చేరడంతో జనసేన అభ్యర్థి సందీప్ మధురవాడలో సుడిగాలి ప్రచారం చేసారు, గాజు గ్లాస్ గుర్తు పై వోట్ వేసి తనని అలాగే నీతిగల పాలన కోసం పార్లమెంట్ అభ్యర్థి వివి లక్ష్మీనారాయన్ను గెలిపించాలని అభ్యర్థించారు, కార్ షెడ్, కొమ్మాది, సాయిరాం కాలనీ, బక్కన్నపాలెం, పీఎంపాలెం, పరదేశిపాలెం మీదగా సాగిన ఈ ర్యాలీ లో జనసేన భీమిలి అభ్యర్థి సందీప్, సంతోష్ నాయుడు, సంతోష్ బరాటం, వి ఎన్ ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి చేయూత నివ్వండి: ద్రోణంరాజు



విశాఖపట్నం: నన్ను గెలిపించండి అభివృద్ధికి చేయూత నివ్వండని ద్రోణంరాజు అన్నారు. మంగళవారం 20వ వార్డు ఆందోని నగర్, ప్రేమ ఆసుపత్రి రోడ్డు, ప్రకాశరావుపేట, 25వ వార్డు కోటవీధి, అంబురాసారంగ్ వీధి, లక్ష్మీటాకీస్, ప్రసాద్ గార్డెన్స్, ఏవీఎన్ కాలేజ్ డౌన్ తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించి రెల్లివీధి కూడలిలో ముగించారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ మరొకసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గతంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజవర్గంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించాలని, నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలో ప్రతి ప్రాంతం కూడా అభివృద్ధి చేశానని అన్నారు. నన్ను మరలా గెలిపించి నయోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. గురువారం జరగబోయే పోలింగ్‌లో శాసనసభకు నాకు, లోక్‌సభకు ఎంవీవీ సత్యనారాయణకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు కోలా గురువులు, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, కంటుముచ్చు తాతారావు, వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఎదుర్కొనే సత్తా లేకే ఆరోపణలు

## వైసీపీ ఎంపీ అభ్యర్థి చింతా అనూరాధ



అమలాపురం : సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యర్థులు ఎదుర్కొనే సత్తా లేకే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలాపురం పార్లమెంటు అభ్యర్థి చింతా అనూరాధ అన్నారు. స్థానిక తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొన్ని మీడియా ఛానళ్లు, సామాజిక మాధ్యమాల్లోనూ తనపై లేనిపోని దుష్ప్రచారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఏడు అసెంబ్లీ ముమ్మరం నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో ప్రచారంలో ముందుకు వెళుతూ ఓటర్లను కలుస్తున్నానని చెప్పారు. పార్టీ అధినేత జగనన్న సోదరి, పార్టీ నాయకురాలు షర్మిళతో రెండు నియోజకవర్గాల్లో, రాజోలులో జరిగిన భారీ బైక్ ర్యాలీ కార్యక్రమంలోనూ ఆమె వెంటే ఉన్నానని తెలిపారు. ఆ సమయంలోకావాలని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కలిసి తనపై దుష్ప్రచారాన్ని చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నాయని అన్నారు. ఆరోపణలకు బెదిరే ప్రసక్తే లేదని, ఆరోపణలను ఎదుర్కొని రాబోయే ఎన్నికల్లో విజయదుందుబి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. తాను ఓటర్లకే సమాధానం చెబుతానని, ప్రత్యర్థి పార్టీలకు సమాధానం చెప్పనవసరం లేదని అన్నారు. ప్రత్యర్థుల ఆరోపణలతో తాను రెట్టింపు ఉత్సాహం వచ్చిందన్నారు. దీంతో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసానన్నారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో సుమారు లక్షా 50వేల ఓట్ల మెజార్టీతో రావడం ఖాయమని చింతా అనూరాధ ధీమా వ్యక్తం చేసారు. ఈ మేరకు అమలాపురం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన పోరాటం చేస్తామని అన్నారు. ఈ తప్పుడు ఆరోపణలు చేసిన వారు ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని అన్నారు. తనతో పాటు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, నాయకులు పి.కె.రావు, బొమ్మి ఇజ్రాయిల్, సూదా గణపతి, మట్టపర్తి మురళీకృష్ణ, గనిశెట్టి రమణలాల్, నాతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎ పార్టీ గెలిచిన మ్యాన్‌పెస్టో అమలుచేసి తీరాలి

## స్వతంత్ర్య అభ్యర్ధి అన్నపూర్ణ



యలమంచిలి: ఎన్నికల్లో ఇచిన మ్యాన్‌పెస్టో అమలు విషయంలో ఎన్నికలు అయ్యాక పక్కన పెట్టే అలవాటు ప్రతి పార్టీకి పరిపాటి అయ్యపోయిందని దీన్ని అమలు చేసేవరకు ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చెందక కూడా మ్యాన్‌పెస్టో అమలు చేసేందుకు పోరాడాలని స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థి ప్రగడ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం నాడు తన నీవాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రజ సమస్యలు పై పోరాటం చేసేందుకే స్వతంత్ర్య అభ్యర్థిగా ఈ ఎన్నికలలో పోటీకి దగడం జరిగిందని యలమంచిలి నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన త్రాగునీరు, సాగునీరు, ఆర్యోగం, విద్యా, మౌలిక సదుపాయల విషయంలో దశాబ్దాలు గడిచిన ఎన్ని పార్టీలు మారిన అభివృద్ధి విషయంలో యలమంచిలి వెనుకబడే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఓరుగంటి విద్యాసాగర్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాక పోటా పోటిగా ప్రచారాలు చేస్తు ఈ ప్రచారాలో పాల్గొంటున్న యువత మధ్యానికి బానిసయి చెడిపోయే ప్రమాదం ఉందని ఈ ఎన్నికలో ఓటుకు నోటు, మధ్యం బాటిలు పంపిణి యువత చేతిపైనే పంపిణి జరగడంవల్ల సమాజంలో 50 శాతం యువతపై చెడుప్రభావం పడుతుందని విద్యాసాగర్ అన్నారు. ఎన్నికల్లో పోటి చేసిన ప్రతి వ్యక్తి గెలిచిన అభ్యర్థి చేస్తున్న అభవృద్ధి పనులపై దృష్టి సారించి ఇచ్చిన హామీలు పోర్తిగా నెరవేర్చి విదంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఏషియన్ పెయింట్స్ కంపెనీ ప్రమాదంపై న్యాయ విచారణ జరపాలి

**మృతిని కుటుంబానికి 25లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**

విశాఖపట్నం: రాంబిల్లి మండలం పూడిలో ఉన్న ఏషియన్ పెయింట్స్‌లో నిన్న జరిగిన ప్రమాదంలో ఉత్తరప్రదేశ్‌కి చెందిన నిహార్‌సింగ్ (23) ఏళ్ళ కార్మికుడు మృతిచెందాడు. ఈ ప్రమాదంపై సమగ్రమైన న్యాయ విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మృతిచెందిన కార్మికుని కుటుంబానికి 25లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిపియం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రమాదంలో నిహార్‌సింగ్ అనే కార్మికుడు మరణించగా రాత్రి 11 గంటల సమయంలో రహస్యంగా ఉత్తరప్రదేశ్ కు మృతిదేహాన్ని తరలించారు. ఇది చట్టప్రకారం నేరం. ఇంత పెద్ద ప్రమాదం జరిగిన సంఘటనస్థలంకు కార్మిక సంఘాల నాయకులను, మీడియా ప్రతినిధులను యాజమాన్యం అనుమతించలేదంటే పలుఅను మాలకు దారితీస్తుంది. నిన్న విధులకు హాజరైన కార్మికులు, ఉద్యోగుల యొక్క లిస్టులను బయటపెట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. యాజమాన్యం కంపెనీలో భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. తరుచూ ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరుగుతున్నా, భద్రతా ప్రమాణాలు, ప్రమాదాలు నివారణా చర్యలు చేపట్టవల్సిన ప్రభుత్వ యంత్రాంగం యాజమాన్యాలతో కుమ్మక్కై నిమ్మకు నీరెత్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వాలు ప్రైవేట్ కంపెనీలకు ఇబ్బడి ముబ్బడిగా రాయితీలు ఇచ్చి యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నాయి తప్పా, అందులో పనిచేస్తున్న కార్మికులు భద్రతా విషయాలు పట్టింకోకపోవడం దుర్మార్గాం. హెట్రో, దివీస్, ఆక్టాస్, గ్లోకమ్, దక్కన్ కెమికల్స్ వంటి ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరినప్పుడు మంత్రులు హాడావడి తప్పా శాశ్వత నివారణా చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్‌ను, కాలుష్య నియంత్రణ మండలిని, లేబర్ డిపార్టుమెంట్‌ను పూర్తిగా నిర్వీర్యమైంది. భద్రతా ప్రమాణాలపై మోనటరింగ్‌లేదు. కార్మిక చట్టాలు కూడా అమలు చేయకుండా కంపెనీ యజమానులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తుంది.

# ఉత్తర నియోజకవర్గంలో వైకాపా భారీ ర్యాలీ



విశాఖపట్నం: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె కె రాజు బారి ర్యాలీ నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం నియోజకవర్గ లో గల అన్ని ప్రాంతాల్లో కలుపుకొశీటూ పెద్ద సంఖ్యలో బైక్ లతో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో సీతమ్మధార అభయ ఆంజనేయ గుడి నుండి బయలుదేరి అల్లూరి సీతారామరాజు విగ్రహం, సత్యం కూడలి, సీతంపేట, అక్కయ్యపాలెం లలితనగర్, మహరాణి పార్లర్, 80 అడుగుల రోడ్, తాటిచెట్ల పాలెం, కంచరపాలెం, ఊర్వశి, మర్రిపాలెం, కరాస, ఆర్ అండ్ బి, మాధవధార, మురళినగర్, ఎం జి జి యస్ కొలని, కైలాసపురం, నరసింహనగర్, సీతమ్మధార పార్టీ ఆఫీస్ వరుకు సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సినీ నటి రమ్య శ్రీ , చొక్కాకుల వెంకట రావు, రొంగలి జగన్నాధం తో పాటు నియోజకవర్గ లో అన్ని వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఈ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఇక్కడ కె కె రాజు ను ఎమ్మెల్యే గా మన జగనన్న ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు.

# అన్నవరంలో చైన్ స్కెచర్స్ స్వైరవిహారం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం లో చైన్ స్కెచర్స్ స్వైరవిహారంతో పలువీదులలో తిరుగుతూ ఉన్న పాదచారులు ముఖ్యంగా మహిళలు బెంబేలెత్తిపోతున్నారు. దీనికి కారణం మంగళవారం పట్టపగలే కరణంగారి వీధిలో ఉదయం గం.8-30 ని.లకు నడుచుకుంటూ వెళ్తున్న స్థానిక గంపల.రాణి అనే మహిళ మెడ నుండి ద్విచక్ర వాహనం పై వెనుక నుండి వచ్చి ఇద్దరు దుండగులు గొలుసును బలవంతముగా లాక్కుని వెళ్లిపోయిన సంఘటన చూస్తే గ్రామస్థులు భయాందోళనలకు గురి అవుతున్నారు.అయితే గొలుసు విలువ సుమారు రూ.85 వేలు ఉంటుందని గంపల.రాణి తెలిపారు.వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై మురళీమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చోడవరంలో త్రిముఖ పోటీ

- **ఇద్దరు న్యాయవాదులు, ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి**
- **హాట్రిక్ గెలుపునకై ఎవరి ప్రయత్నాలు వారివి ...**
- **ముగిసిన ప్రచార హోరు ...**
- **కానరాని ఎన్నికల నియమావళి, పట్టించుకోని అధికారులు**







చోడవరం : జిల్లా రాజకీయాల్లో ప్రతిష్టాత్మకతను పోషిస్తున్న చోడవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు భిన్నమైన తీర్పునిచ్చిన ఓటర్లు ఈ సారి ఏం చేస్తారో అనే ఉత్సుకత నెలకొంది. అన్ని ప్రధాన ఎన్నికల్లో అన్ని వర్గాలు, ప్రధాన పార్టీల నుండి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. న్యాయవాద పట్టా పొందిన సిట్టింగ్ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు (టిడిపి), మాడుగుల మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ (వైకాపా) నుండి తలపడగా, ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పి.వి.ఎస్.ఎన్. రాజు (జనసేన) నుండి పోటీ ఇస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యమున్న ఈ నియోజకవర్గంలో ప్రజలందరకు న్యాయం చేసే వారినే ఎన్నుకుంటూ వస్తున్నారు. అయితే సర్పంచ్ స్థాయి నుండి రాజకీయ అరంగ్రేటం చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు (టిడిపి)కు మంచి పట్టు ఉంది. 2009, 2014లో కూడా రాజు చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయిన మాడుగుల మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వైకాపా తరపున మూడవసారి ఎన్నికల బరిలో దిగుతున్నారు. తనపైన, తనవర్గంపైన అపార నమ్మకముంచిన కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ం ా జ క ీ య ు ం చ ద ర ం గ ం లో పావులను ఎటు నుండి ఎటువైపు అయినా కదపగల సమర్ధుడు అనే పేరుంది. గతంలోను, ఈ సారి కూడా సామాజిక వర్గానికి చెందిన 'కాపు' కాస్తుందనే ధీమాతో ధర్మశ్రీ బి.సి. వర్గాలను కూడగడుతున్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నాయకులుగా ఎదగకుండా మూడవసారి కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హాట్రిక్ గెలుపు సాధించేందుకు ప్రచార సన్నాహాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే ధర్మశ్రీపైన నమ్మకం ఉన్నప్పటకి అతని వెనుక తిరిగే అనుచర గణం, సోదరులపైన చెరగని ముద్ర ఉండటంతో ఈ సారి ధర్మశ్రీ ఎన్నికల ప్రచారానికి అదే అనుచర గణంతో వెళ్లడంతో రాజకీయ పరిస్థితి ఏమిటని స్థానికులు నివ్వెరపోతున్నారు. గతంలో వైకాపా నుండి టిడిపి మళ్లీ జనసేనకు మారిన పి.వి.ఎస్.ఎన్. రాజు అనూహ్యంగా ఎమ్మెల్యే టిక్కెట్టు పొందడంతో ఇద్దరు రాజుల మధ్య పోరులో ధర్మశ్రీ గెలుపొందుతారా అనే సందేహాలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా చోడవరం నియోజకవర్గ ఓటరు తీర్పు ఈ సారి ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

ఎన్నికల కమీషన్ ఎన్ని నిభంధనలు విధించినప్పటికి, అధికారులు మొద్దు నిద్ర నటిస్తుండటంతో నియోజకవర్గంలో ఎక్కడా ఎన్నికల నియమావళి కానరావటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. చోడవరంతో బాటు పలు గ్రామాల్లో మద్యం, డబ్బు ఏరులై పారుతున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్ధులు, వారి అనుచరుల ఇళ్లు వదిలి బాటసారులపై ప్రతాపం చూపుతున్న అధికారులు ఒకటి రెండు కేసులతో మమ అన్పించేస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపధ్యంలో ఓటరు దేముళ్లను ప్రసన్నం చేసుకోవడంలోనే ప్రధాన అభ్యర్ధులు తలమునకలవుతున్నారు.

# విద్య, వైద్య, ఉపాధి రంగాల అభివృద్ధికి కృషి :

## బీజేపీ పార్లమెంటు అభ్యర్థి మానేపల్లి



అమలాపురం : అమలాపురం పార్లమెంట్ సభ్యునిగా గెలిపిస్తే రాబోయే ఐదేళ్ళలో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి విద్య, వైద్యంతో పాటు ఉపాధికి ఏదో ఒక ప్రయోజనాన్ని అందిస్తానని బిజెపి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న మానేపల్లి అయ్యాజీ వేమా ప్రకటించారు. దేశ రాజకీయాల్లో అనూహ్య మార్పులు ప్రవేశపెట్టి భారతదేశాన్ని అభివృద్ధిపథంలో నడుపుతున్న ప్రధానమంత్రి మోడీ తిరిగి ప్రధానమంత్రి కానున్నారని అన్నారు. మంగళవారం బండారులంకలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రజలు మోడీ గారి పాలనను సమర్థిస్తున్నారని ఇటీవల రాష్ట్రంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో స్పష్టంగా కనపడిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఆయన పాలన పట్ల సంత ృప్తిగా ఉన్నారన్నారు. ఇప్పటి వరకూ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పాలకుల వల్ల వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టిందని గతంలో ప్రధానిగా పనిచేసిన వాజ్‌పేయి దేశాభివృద్ధికి అనేక ప్రణాళికలు వేస్తే నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక అవి మరింతగా దేశాభివృద్ధికి దోహదపడ్డాయన్నారు. సమర్థ పాలన, దేశాభివ ృద్ధి, దేశ రక్షణ పేరుతో ప్రజల్లోకి వెళ్లామని, ప్రజలు ఎంతో సానుకూలంగా స్పందించారన్నారు. ముఖ్యంగా యువత, మహిళలు నరేంద్ర మోడీ పాలన పట్ల, సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారని తెలిపారు. అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనని. అర్హత ఉండీ విద్యకు, ఉద్యోగానికి నోచుకోని ఎన్నో కుటుంబాలు రేపటి ఎన్నికల్లో కృతజ్ఞత చూపుతున్నారన్నారు. ప్రతి గ్రామంలోను బిజెపి కార్యకర్తలు, నాయకులు మోడీ పరిపాలనను తిరిగి రావాలని కోరుకుంటున్నట్టు తాము గమనించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న అభివ ృద్ధికి వెనుక కేంద్ర ప్రభుత్వం వాటా ప్రధానంగా ఉందన్న వాస్తవం ప్రజలు గ్రహించారని తెలిపారు. నూరు శాతం విద్యుద్దీకరణ, రోడ్ల నిర్మాణం, 7 కోట్ల కుటుంబాలకు అందిన వంటగ్యాస్ కనెక్షన్లు, 1.5 కోట్లమంది స్వంత ఇంటి కల సాకారం వంటివి ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూలత ఏర్పడిందన్నారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నగరం (నేటి పి. గన్నవరం) శాసనసభ్యునిగా పనిచేసిన అనుభవంతో పాటు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి గారితో సత్సంబంధాలు కలిగిన నేను నియోజక వర్గ అభివ ృద్ధితో పాటు రాష్ట్ర అభివ ృద్ధికి కావాల్సిన నిధులు సేకరించ గలనన్నారు. కోనసీమ ప్రాంతాన్ని దేశంలోనే నెంబర్ ఒన్ స్థానంలో నిలబెట్టి ఇక్కడి ప్రజల ఆకాంక్షల్ని తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నట్టు తెలిపారు. ఇక్కడితో వారసత్వ రాజకీయాలు ఆపేద్దామని, దీనికి కోనసీమ నుండే ప్రారంభించాలని పిలుపునిచ్చారు. సమర్థులైన ఎందరో నాయకులు మన ప్రాంతంలో ఎదుగుతున్నారని, బిజెపి గెలిపిస్తే రాబోయే యువతకు అన్ని రంగాల్లోను ప్రాధాన్యత ఇచ్చేలా మోడీ గారి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో బిజెపి గాలి వీస్తున్న సంగతి గ్రహించిన అధికార, ప్రతిపక్షాలు భయంతో అవాకులు, చెవాకులు ప్రేలుతున్నారని, ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశానికి ఒక వేగు చుక్క వంటివారని అభివర్ణించారు. న.. మో... మళ్ళీ రావాలని అన్ని వర్గాల వారు, ప్రతి ఊరు, వాడా కోరుకోవడం నిజంగా ఒక చారిత్రక అంశంగా పేర్కొన్నారు. అమలాపురం నుండి తన గెలుపు ఖాయమని దేశంలోనే అత్యధిక మెజారిటీ నమోదు కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు మాల కొండయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి సుధీశ్ రాంబొట్ల, యువ మోర్చా అధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు, ఆర్.వి నాయుడు, అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పెయ్యల శ్యామ్‌ప్రసాద్, అధికార ప్రతినిధి నల్లా పవన్, అమలాపురం టౌన్ ప్రెసిడెంట్ రెడ్డి నాయుడు, మోకా వెంకట సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీకురుమెల్లి శ్రీనివాసరావు, ఆకుల వీరబాబు, పసుపులేటి మహాలక్ష్మిరావు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు కుంకుమ పేరుతో చంద్రబాబు మభ్యపెడుతున్నారు

### : రాజశేఖర్ జీవిత దంపతులు



గాజువాక:ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో మభ్యపెట్టి అధికారం పొందాలనే ఆలోచనతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఉన్నారని దీనిని మహిళలంతా అర్థం చేసుకోవాలని ప్రముఖ సినీ నటుడు రాజశేఖర్,జీవిత దంపతులు అన్నారు అన్నారు.మంగళవారం చినగంట్యాడలోని ఓ ప్రయివేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ప్రజలు ఎవరికి ఓటు వేయాలో బాగా ఆలోచించి వేయాలని అన్నారు.ప్రచారంలో పాల్గొన్న తమకు ప్రజలనుంచి మంచి ఆదరణ లభించిందని వారంతా జగన్ ను ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.గాజువాక నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ ఓటమిపాలవ్వక తప్పదని పవన్ అభిమానులే చెబుతున్నారన్న వారు టిడిపి జనసేనలు కుమ్మక్కు రాజకీయం చేస్తున్నాయన్నారు.ఓటువిలువ చాలా గొప్పదని అలాంటి ఓటుని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే తిప్పల.నాగిరెడ్డిని గెలిపించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె భాస్కర్



విశాఖపట్నం : భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని స్పెషల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ గోపాల్ ముఖర్జీ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె భాస్కర్, నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ర లడ్హ, రూరల్ ఎస్పీ అట్టాడ బాబ్జీ మరియు నియోజకవర్గ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ చివరి అంకంలో కివచ్చిందని కాబట్టి వ్యయ పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వలేన్స్ టీంలు, ఎంసీసీ టీములు , అప్రమత్తంగా వ్యవహరిస్తూ తమ విధులను నిర్వర్తించాలి అన్నారు. అధిక సంఖ్యలో నగదు పంపిణీ తో పాటు కూపన్ల పంపిణీ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువులను పలు పద్ధతుల ద్వారా ఓటర్ లకు ప్రలోభాలకు గురి చేస్తున్నారని వాటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా లిక్కర్ లను కూడా సరఫరా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పంపిణీ చేస్తున్న సంబంధిత రాజకీయ పార్టీల అభ్యర్థుల రుజువు అయినట్లయితే ఎలక్షన్ కమిషన్ సంబంధిత అభ్యర్థులను ఎన్నికల పోటీ నుండి డిస్క్వాలిఫై చేసే అవకాశం ఉంటుందన్నారు. ఎంసీఎ ఎం సి మీడియా సెంటర్లలో పెయిడ్ ఆర్టికల్స్ కి సంబంధించి ముందుగా పర్మిషన్ తీసుకున్నదీ లేనిదీ పరిశీలించాలన్నారు. ఎలక్ట్రానిక్ న్యూస్ చానల్స్ లో ప్రసారమయ్యే అడ్వర్టైజ్మెంట్లు లను సంబంధిత క్లిప్పింగులను రికార్డ్ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, సర్వైలెన్స్ టీములు షోరూములను గోడౌన్లను తనిఖీలు చేపట్టాలన్నారు. వ్యయ పరిశీలకుల తాము చేపడుతున్న తనిఖీలను ఒక ఛాలెంజ్గా తీసుకొని వీటన్నింటిపై ఒక డాక్యుమెంటరీ తయారు చేయాలన్నారు. ఈ డాక్యుమెంటరీని ఎన్నికల కమిషన్కు పంపడం ద్వారా ముందు రాబోయే ఎలక్షన్లకు ఉపయోగపడతాయన్నారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థులు చేస్తున్న ఖర్చును ,వాహనాలు ,బహిరంగ సభలు ,ఊరేగింపులు కార్యక్రమాలపై వీడియో తీయాలన్నారు. .జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె భాస్కర్ మాట్లాడుతూ సి విజిల్ ద్వారా కంప్లైంట్ స్వీకరించడం జరుగుతుందని అన్నారు. నగదు పంపిణీ , కూపన్లుపంపిణీ , లిక్కర్ లు, పోస్టర్లు ,బ్యానర్లు ,పెయిడ్ న్యూస్ , ర్యాలీలు తదితర అంశాలపై కంప్లైంట్ లను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు చైతన్యంతోనే ప్రజాస్వామ్యం పటిష్ఠం




విశాఖపట్నం: ప్రస్తుత ఎన్నికలలో ఏ విధమైన ప్రలోభాలకు లొంగకుండా ఓటరు చైతన్యంతో వ్యవహరించినపుడే ప్రజాస్వామ్యం పటిష్టంగా నిలుస్తుందని ఆంధ్ర విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు, రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె.రవి పేర్కొన్నారు. పబ్లిక్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో మంగళవారం, సూర్యాబాగ్ దరి దసపల్లా హోటల్లో నిర్వహించిన ఓటరు అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. సౌదీ అరేబియా వంటి దేశాలలో స్త్రీలకు చాలాకాలం తర్వాత ఓటు హక్కు లభించగా, బెల్జియం వంటి దేశాలలో ఓటు హక్కు వినియోగించుకోని వారిని శిక్షించే చట్టాలు ఉన్నాయన్నారు. అమెరికాలో జరిగిన గత ఎన్నికలలో క్రిమినల్ నేపధ్యంగల 6 మిలియన్ జనాభాను ఓటింగ్ కు దూరంగా ఉంచారని పేదరికం, నిరక్షరాశ్యత ఎన్నికలను ప్రభావితం చేస్తోందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, కుల, మతాల ప్రకారం ఓటర్లను వేరుచేయడం, సామాజిక మాద్యమాలు, పెరుగుతున్న పట్టణీకరణ ఎన్నికలలో అవాంఛనీయ ధోరణులకు దారితీస్తోందన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ ఎన్నికల బరిలో నిలిచిన వ్యక్తుల నేపథ్యం, స్థానిక సమస్యల పట్ల అవగాహన గమనించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రజలకు రాజ్యాంగం అందించిన విలువైన ఆయుధం అని ప్రతి ఒక్కరూ ఇందులో విధిలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ ఛాప్టర్ ఛైర్మన్ పి.ఎల్.కె.మూర్తి, కార్యదర్శి బి.ఆర్. విక్రమ్ కుమార్, వైస్ చైర్మన్ విజయ్ ప్రసాద్, దక్షిణాది రాష్ట్రాల ఉపాధ్యక్షులు యు.ఎస్. శర్మ, గీతం పి.ఆర్.ఓ. ఎన్.వి.నరసింహం, కె. రామారావు, వై.శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.



***అఖండ విజయంతో పార్టీ కృషికి అందరూ సహకరించాలని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్ధి ఎం వి వి సత్యనారాయణ అన్నారు. జి వి ఎం సి 3 వ వార్డు ఆరిలోవ రవీంద్ర నగర్ లో జరిగిన ప్రచార యాత్ర లో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ పార్టీ అధినేత జగన్ మోహనరెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో లో ...అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందన్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎం ఎల్ ఏ అభ్యర్థులతో పాటు , స్థానికుడినైన తనను అఖండ మెజారిటీ తో లోక్ సభ సభ్యునిగా గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ కార్య క్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నీరాజనాలు పట్టారు.***

# వైసిపిలోకి వలసలు వెల్లువ

పరవాడ: పరవాడ మండలం రావాడ పంచాయతీ సోమునాయుడుపాలెం గ్రామానికి చెందిన సుమారు 80 మంది యువకులు వైఎస్సార్ పార్టీ రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పల నాయుడు సమక్షంలో వైఎస్సార్ పార్టీలోకి వైసిపి తీర్ధము పుచ్చుకున్నారు. వీరికి రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, మండల పార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు పార్టి కండువాలు కప్పి పార్టిలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోన రామారావు, గోవింద్, నాగేష్, బూత్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



# అవంతీ పాద యాత్ర అమోఘం



భీమునిపట్నం: వైస్సార్సీపీ ఎం యల్ ఏ అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాస రావు (అవంతి) భీమిలి మున్సిపాలిటీ పరిధిలో వైస్సార్సీపీ పార్టీ ఆఫీస్ నుంచి బయలుదేరి పెద్ద బజార్ నుంచి చిన్న బజార్,ఎగువపేట వీదుల్లో పాదయాత్ర చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఆయనను గెలిపిస్తాయని పలువురు అభిప్రాయం. వైస్సార్సీపీకీ వోట్ వేసి అఖండ మెజారిటీ తో వైయస్ జగన్ ని సీఎం గా చేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. 11వ తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బ్యాలెట్ వరుస సంఖ్య 3 పై మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపంచాలని కోరారు.

11వ వార్డులలో పాదయాత్ర

భీమునిపట్నం అవంతి యువసేన భీమలీ అవంతి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయం నుండి భీమిలీ మున్సిపాలిటీ పరిధిలో పదకొండు వార్డులలో పాదయాత్ర చేపట్టారు. వైస్సార్సీపీ పార్టీ నాయకుడు జగన్ కూడా యువకుడేనని, ఈ పాద యాత్రలో జగనన్న నవరత్నాల పథకాలు ప్రతి ఒక్కరికి తెలిసేల చేస్తామని, అందరిని ఫ్యాన్ గుర్తు పై వోట్ వేసి అవంతిని గెలిపించమని ఇంటింటా ప్రచారం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలందరూ జగన్ని ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని, ఫ్యాన్ గుర్తుపై వోట్ వేసి వైస్సార్ సీపీ పార్టీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డప్పులతో బెలూన్ లతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారని హాసినా వర్మ తెలియజేసారు. అలాగే స్టూడెంట్స్ యూనియన్ నెట్వర్క్ తరపున తమ మద్దతు తెలియజేస్తూ ఈ పాదయాత్రలో 500 మంది అవంతి యువసేన మరియు పార్టీ కార్యకర్తలు ఆర్.ప్రభాకర్ నాయుడు, బేతా సాయి, నండూరి ప్రవీణ్, చిల్ల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కల్పనలు దేశాన్ని నడిపించలేవు

న్యూఢిల్లీ: ఆచరణ శూన్య సాహస కృత్యాలు, అపూర్వ కల్పనలు దేశాన్ని నడిపించలేవని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఉద్ఘాటించారు. సోమవారం ఏఐఎంఏ మేనేజింగ్ ఇండియా అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణబ్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత విధానాలు, పథకాలు పేదరికాన్ని సమూలంగా నిర్మూలించలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదలో ఎక్కువ శాతం అతికొద్ది మంది వద్ద ఉండడమే దీనికి ఉదహారణ అని అన్నారు. ఆచరణ శూన్య సాహస కృత్యాలు దేశాన్ని నడిపించలేవు.

# ప్రజాద్రోహులకు రాష్ట్రంలో చోటులేదు

- కుట్రదారులను ప్రజలే తరిమికొడతారు
- కోడి కత్తి పార్టీనీ బంగాళాఖాతంలో కలిపేస్తారు
- చారిత్రాత్మక విజయం సాధిస్తాం
- అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారు
- ప్రజల ఆశీస్సులే టీడీపీకీ రక్ష
- ఎమ్మెల్యే వాసుపల్లి సారధ్యంలో దక్షిణంలో భారీ ర్యాలీ



విశాఖపట్నం: ఏపి ప్రజలకు ద్రోహం చేసేవారికి రాష్ట్రంలో చోటులేదని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఉద్ఘాటించారు. కుట్రదారులను ఈ నెల 11 తేదీన ప్రజలే తరమికొడతారని స్పష్టం చేశారు. కోడి కత్తి పార్టీనీ బంగాళాఖాతంలో కలిపేస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఛారిత్రాత్మక విజయం సాధిస్తామని ప్రకటించారు. అన్నీ స్థానాల్లో భారీ మెజార్టీతో విజయశంఖారావం మోగిస్తామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప దార్శనీకుడని కొనియాడారు. సంపద సృష్టి కర్త అని కితాబునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తోన్న కృషీవలుడు అని అన్నారు.

పేద ప్రజల కోసం ఇన్నీ సంక్షేమ ఫలాలు అందించడం చరిత్రలో ఇదివరకెన్నడూ జరగలేదన్నారు. ఆయన పాలనాదక్షతే ప్రపంచ పటంలో నిలబెట్టిందన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఆయన కష్టపడ్డారన్నారు. అందుకే అన్నీ వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ప్రజల ఆశీస్సులే టీడీపీకీ రక్ష అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సారధ్యంలో దక్షిణ నియోజకవర్గంలో మంగళవారం భారీ ర్యాలీ చేపట్టారు. వాడవాడలా ప్రజలు బ్రహ్మరధం పట్టారు. అక్కచెల్లెమ్మలు హారతులతో ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. ఓట్లు వేసి ఘన విజయం అందిస్తామని భరోషా ఇచ్చారు.

రైల్వే న్యూకోలనీ, దొండపర్తి, ఆర్టీసీ కాంప్లెక్స్, డాబాగార్డెన్స్ మీదుగా దక్షిణ నియోజక వర్గంలోనీ అన్నీ ప్రాంతాలను కలుపుతూ ర్యాలీని కొనసాగించారు. టీడీపీ నాయకులు డాక్టర్ రమణమూర్తి, సినీ నటుడు శ్రీను, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, నున్న నాగేంద్ర రామానంద్, బుచ్చా రామారెడ్డి, బాపూ ఆనంద్, బొట్టా పరదేశీ యాదవ్, దాసరి దుర్గారెడ్డి, వాసుపల్లి దానేష్, ఇరోతి చిన కుమార్, బంటుపల్లి సూర్యనారాయణ, విల్లూరి డాక్టర్ చక్రవర్తి, డొకరసి ఎం రమణ, యర్ర బిల్లి ప్రభాకరావు, కాసారాపు వాసు, గోడీ నర్సింహాచారి, తాతాజీ, గనగల్ల రామరాజు, వాసుపల్లి రాజశేఖర్, దాసన సత్యానారాయణ, నగళ్ల సత్యవతి, బెహరావెంకటరత్నం మజ్జ త్రినాధరావు, కొల్లి సింహాచలం, కేదారి లక్ష్మీ, గుంపిన అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ ఎంపీ, ఎమ్మెల్యేను గెలిపించాలి



అనకాపల్లి : బిజేపీ ఎంపీ అభ్యర్ధి గండి వెంకటసత్యనారాయణ (విక్రమ్), అసెంబ్లీ అభ్యర్ధి పొన్నగంటి అప్పారావు,ను గెలిపించాలని, రాష్ట్రంలో ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరచాలని, బిజేపీ నాయకులు కోరారు. మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి, ఓటు వేసి గెలిపించాలని, ఓటర్లను అభ్యర్ధించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు అవినీతి గతి తప్పిన పాలనలో నిస్తేజంగా మారిన దేశంలో గొప్ప మార్పును తీసుకువచ్చారన్నారు. స్వాతంత్ర్య వచ్చాక ఇంతవరకు ఏ ప్రభుత్వం ఏ ప్రదాని, ఈ రాష్ట్రానికి ఇవ్వనని ప్రతిష్టాత్మక ప్రొజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారన్నారు. స్దానిక నాయకులు వారి శ్వార్ధం కోసం హెూదా పేరుతో ఎంత దుష్ప్రచారం చేసిన ఆంధ్రప్రదేశ్ అభివృద్దే బిజెపి లక్ష్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు రైల్వే జోన్ రాష్ట్రానికి 24 గంటల విద్యుత్ రాజదాని నిర్మాణానికి నిధులు విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి స్మార్ట్ సిటీలు విశాఖ చెన్నై మీదుగా పారిశ్రామిక కారిడాల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు మోడీ హాయంలో జరిగాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కమలం వికాసమే లక్ష్యంగా బిజేపీని గెలిపించాలని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని అత్యున్నత స్దాయికి తీసుకువెళ్లాలని కోరారు. బిజేపీ నాయకుడు కొణతాల అప్పలరాజు, నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో దార్ల వెంకటేశ్వరరావు, చలపతిరావు,అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకు కాపు సంఘం మద్దతు



డాబా గార్డెన్స్: జనసేన పార్టీ కి కాపులు పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు విశాఖ అర్బన్ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవీంద్రనాథ్ ఠాగూర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 27 శాతం కాపులు ఉన్నప్పటికీ అన్ని కులాలకు సామాజిక సమతుల్యంగా ఉండాలని మంచి సంకల్పంతో జనసేన పార్టీ ఆవిర్భవించిందని పవన్ కళ్యాణ్ ప్రారంభించారని సందర్భంగా విజేఎఫ్ ప్రెస్క్లబ్లో రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని ఇప్పటివరకు ఇద్దరే ఇద్దరు ఏలుతు వస్తున్నారు అని ఒక టిడిపి, వైఎస్ఆర్సిపిలు దోపిడీలు చేసి అధోగతి పాలు చేస్తున్నారని వీటినుండి విముక్తి ప్రజలకు కలిగించాలని నీతిమంతులకు స్వయంకృషితో బయటికి వచ్చిన విద్యావేత్తలు నీతి నిజాయితీ గల వ్యక్తులు జనసేన పార్టీ లో పోటీ చేస్తున్నారని ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్‌ని చేయాలని టిడిపి ల్యాండ్ మాఫియా ఇసుకమాఫియాతో మాఫియా కుంభకోణాలు చేస్తుందని జగన్ పై ఎన్నో కేసులు ఉన్న ముఖ్యమంత్రి అవ్వాలని ఆరాటం పడుతున్నారని జనసేన కనివిని ఎరుగని మేనిఫెస్టో తయారుచేసి ప్రజల సంక్షేమం కోసం తపిస్తుంది అని తెలియజేశారు. ఈ సమావేశంలో విఠల్, మూర్తి, లంక భాస్కర్ రావు, రంగా రావు, గోవింద రావు ,మాధవరావు ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## వంద మంది మోదీలొచ్చినా నన్నేం చేయలేరు

### సత్తెనపల్లి రోడ్ షోలో ముఖ్యమంత్రి పిలుపు

సత్తెనపల్లి: కేసీఆర్ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. తెలంగాణ ఇస్తే తెరాసను కాంగ్రెస్‌లో కలుపుతానని చెప్పారని, తీరా రాష్ట్ర విభజన జరిగాక సోనియాను దుర్భాషలాడారని ధ్వజమెత్తారు. ఇప్పుడు మోదీ, కేసీఆర్, కోడికత్తి పార్టీ మూడూ కలిసి ఏపీపై దాడి చేస్తున్నాయని మండిపడ్డారు.

వంద మంది మోదీలు వచ్చినా తననేమీ చేయలేరని, తన జోలికొస్తే ఎవ్వర్నీ వదిలిపెట్టబోనని హెచ్చరించారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో చంద్రబాబు మంగళవారం ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తే మాకూ కావాలని పట్టుబట్టిన కేసీఆర్, ఇప్పుడు ఏపీ ప్రత్యేక హోదాకు మద్దతిస్తానంటున్నారని ధ్వజమెత్తారు. మోదీకి ఓటేస్తే ముస్లింలకు భద్రత ఉండబోదని, ఇప్పటికే అసోంలో బర్మా ముస్లింలంటూ లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు.

# పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**వైకాపాలో చేరిన**
**నగర బిజెపి ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు**

విశాఖ సిటీ : ఎన్నికల ప్రచారంలో భాగంగా విశాఖ పర్యటనలో ఉన్న వైఎస్ షర్మిల సమక్షంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకుడు చొక్కకుల వెంకటరావు ఆధ్వర్యంలో నగర బిజెపి ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తనకు రాజకీయంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన చొక్కాకుల వెంకటరావు పిలుపు మేరకు వెలమ సామాజిక వర్గ ఆత్మీయ సమావేశంలో కులపెద్దల నిర్ణయానికి కట్టుబడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడేందుకే పార్టీలో చేరినట్లు శ్రీనివాస్ తెలియజేశారు. ఉత్తర నియోజక వర్గంలోని 38వ వార్డులో తాను నివాసం ఉంటున్నట్లు ఈ ప్రాంతంలో ఉన్న తమ సామాజిక వర్గంతో పాటు మిగిలిన సామాజిక వర్గాల ప్రజలతోనూ తనకు సత్సంబంధాలు కలిగి ఉన్నానని జరగబోవు ఎన్నికలలో వైకాపా విజయానికి కృషి చేసి కేకే రాజు విజయానికి పనిచేస్తానన్నారు.












VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com